




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 23 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 33వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్ బలమైన గాయాలతో వ్యక్తి మృతి

మిగతా 2వ పేజిలో..

# అధికారం సరే.. ఏం చేశారో చెప్పండి !

- ఎన్నికల్లో అభివృద్ధి గురించి చెప్పని బిజెపి
- విపక్షాలపై విమర్శలే లక్ష్యంగా ప్రచారం

న్యూఢిల్లీ,ఏప్రిల్23అక్షరంన్యూస్)

కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి.. మరోమారు అధికారం కోసం ప్రయత్నించడంలో తప్పు లేదు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రావాలనుకోవడంలోనూ తప్పులేదు. అలాగే కొత్తగా తెలంగాణ,ఎపిల్లోనూ పాగావేయాలని ప్రయత్నించడంలోనూ తప్పులేదు. దేశం అంతా తమ ఏలుబడిలో ఉండాలని కోరుకోవడంలోనూ తప్పు లేదు. అయితే అధికారం ఎందు కోసం..ఎవరికోసం.. అన్న ప్రశ్నలు వేసుకోవాలి. కేవలం మోడీని మోయడానికే అధికారమా..లేక ప్రజలకు మేలు చేయడానికా అన్న ప్రశ్నలు బిజెపి నేతలు వేసుకోవాలి. దేశానికి సేవచేసే క్రమంలో ఎంతవరకు విజయం సాధించారో చెప్పాలి. పార్లమెంటులో సమస్యలకు సమాధానం చెప్పలేని వాళ్లు..సమస్యలపై చర్చించలేని వారు ప్రజలకు ఏ మేరకు సేవ చేశారని ఎలా చెప్పగలం. పార్లమెంటులో ఏదైనా అంశంపై చర్చకు పట్టుబట్టినా దానిని దాటవేస్తూ వచ్చారు. ప్రజలకు మంచి చేసేందుకు ఎవరు ముందుకు వచ్చినా మంచిదే...ఆ పని బిజెపి చేస్తుందనుకుంటే ప్రజలు తప్పకుండా బిజెపినే ఆదరిస్తారు. కానీ ఎదుటి పార్టీలను నిందించడం ద్వారా అధికారంలోకి రావడం అన్నది అసంభవం. కర్నాటకలో ఏం



చేశారో..గుజరాత్‌లో ఏం చేశారో..మధ్య ప్రదేశ్‌లో ఏం చేశారో చెప్ప గలగాలి. కానీ బిజెపి నేతలు అలా చెప్పడం లేదు. ఎందుకంటే చెప్పుకోవడానికి ఏమీ లేదు కనుక చెప్పడం లేదు. ఎంతసేపు కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించడం.. తప్ప మరోటి చేయడం లేదు. ఈ దృష్టిని ప్రజా సంక్షేమంపై సారించివుంటే బిజెపికి తిరుగు ఉండేది కాదు. కానీ చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో మోడీ, అమిత్ షాలు పోటీ పడుతున్నారు. కొండను తవ్వి ఎలుకను

పట్టిన చందంగా అవినీతి కేసుల్లో దర్యాప్తు సాగుతోంది. అందుకే తెలంగాణకు లేదా

మిగతా 2వ పేజిలో..



## 51వ పడిలో అడుగిడిన లిటిల్ మాస్టర్

**క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్**

ముంబయి,ఏప్రిల్23( అక్షరంన్యూస్)

భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియచని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. ఈ నెల 24తో 51వ పడిలోకి ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో

మిగతా 2వ పేజిలో..

## మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

- ఈదురుగాలులకే కూలిన వంతెన
- అర్ధరాత్రి కూలడంతో తప్పిన ముప్పు

పెద్దపల్లి,ఏప్రిల్ 23అక్షరంన్యూస్)

పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన



మిగతా 2వ పేజిలో..

కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్ పిల్లర్లు కుంగిపోయాయి.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- 30న విడుదల కాలున్న టెన్త్ ఫలితాలు
- తెలంగాణ విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 23అక్షరంన్యూస్) )

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే

మిగతా 2వ పేజిలో..

## ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం




- ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి
- ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషి చేయాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 అక్షరంన్యూస్)

ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా..

మిగతా 2వ పేజిలో..

## వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

**పార్టీ ఆదేశాల మేరకే పాల్గొన్నట్లు ప్రకటన**

హైదరాబాద్,ఏప్రిల్23అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ పెద్దల సూచన మేరకు, పార్టీ నాయకత్వం ఏకగ్రీవంగా వెలిచాల రాజేందర్ నామినేషన్‌లో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు,రేపో పార్టీ అభ్యర్థి అధికారిక ప్రకటన వస్తుందని ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లోని ఇందిరా భవన్‌లో డీసీసీ అధ్యక్షుడు, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మొదటి దశ ఓటింగ్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ వెన్నులో వణుకు పుడుతోందనికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఆస్తులు పంచుతుందని మోదీ చెప్పడం బాధాకరమన్నారు.

మిగతా 2వ పేజిలో..




## రేవంత్ హామీలు నమ్మశక్యం కాదు

- డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం
- మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల

హైదరాబాద్ఏప్రిల్23(అక్షరంన్యూస్)

సిఎం రేవంత్ రెడ్డి హామీలు నమ్మశక్యంగా లేవని, డబ్బులు లేకుండా రుణమాఫీ ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ఖజానానే నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి బాధ్యత తనదేనన్న ఈటెల మల్కాజ్‌గిరి అభివృద్ధి నా భాద్యత అంటూ ప్రజలకు హామీనిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుకకు నరం లేకుండా హామీలు ఇస్తున్నారని, ఆగస్టులో తప్పకుండా రైతు రుణమాఫీ చేస్తానంటూ నమ్మబలికిస్తున్నాడని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా తెలిసిన వాడిగా నమ్మలేకపోతున్నానని ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అనంతరం తరుణ ఎవెన్యూ గేటెడ్ కమ్యునిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈటల మాట్లాడారు. లిక్కర్ పై వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదని అన్నారు.

## బలహీనవర్గాల ప్రతినిధి కాసాని

- అతడిని గెలపించాల్సిన బాధ్యత అందరిది
- రాజేంద్రనరగ్‌లో ప్రచారం నిర్వహించిన కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాసాని ఎంతోకాలంగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేశారని అన్నారు. నిజాయితీగా మారుపేరుగా నిలిచారని అన్నారు. మంగళవారం చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ సందర్భంగా బద్వేల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉందన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి అది తప్పని నిరూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారని తెలిపారు. కాసానిని గెలిపించుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. మోదీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు.

# 51వ పడిలో అడుగిడిన లిటిల్ మాస్టర్

**మొదటిపేజీ తరువాయి..**

సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు.

# మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

**మొదటిపేజీ తరువాయి..**

దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల బ్యాలెన్స్ తప్పి వంతెన కూలింది.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి..**

కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

# ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

**మొదటిపేజీ తరువాయి..**

అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టర్బింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.

# వెలిచాల నామినేషన్‌లో పాల్గొన్న మంత్రి

ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని వర్గాలకు ప్రాతినిథ్యం వహించాల్సిన మోదీ నీచంగా మాట్లాడారని మండిపడ్డారు.ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పాలనపై ఆ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని విమర్శించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోసింగ్ మాట్లాడిన వీయోడును వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పరిపాలించింది. ప్రజలంతా గమనించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశ సమగ్రతకే ప్రమాదకరమన్నారు.

# అధికారం సరే..ఏం చేశారో చెప్పండి !

**మొదటిపేజీ తరువాయి..**

ఎపికి ఏం చేశారో చెప్పాలి. సవాళ్లకు జవాబు ఇవ్వాలి. తెలంగాణకు ఏదో చేశామంటే నమ్మేవాళ్లు ఎవరని వస్తున్న ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పాలి. బయ్యారం ఉక్కు అతీగతీ లేదు. విభజన హామీలు అమలు కానేకాలేదు. రాష్ట్రానికి మెగా టెక్స్‌టైల్ పార్క్ మంజూరు కోరుతున్నా పట్టించుకోలేదు. ప్రధాని పదవి ప్రజలు పెట్టిన భిక్ష. ఎవరు ఉండాలో వద్దో ప్రజలు తేలుస్తారు. కావాలనుకుంటే ప్రజల మనసులు గెలిచేలా ఇంత వరకు ఏం చేశామో చెబుతారు. లేదా ఒకవేళ అధికారం ఇస్తే ఎలాంటి అభివృద్ధి చేస్తామో వివరిస్తారు.కానీ అమిత్‌షా, బీజేపీ నేతలు మాత్రం ప్రజల్లో వివక్ష పెంచేందుకు, భ్రమలు కల్పించేందుకు మాత్రమే పరిమితం అయ్యారు. అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బిజెపి నేతల ఆరోపణలు ఉన్నాయి. నిజానికి అవినీతి ఉంటే నిగ్గు తేల్చాలి. తమ చేతుల్లో ఉన్న కేంద్ర దర్యాప్తు సంస్థలతో నిజాయితీగా విచారణ చేయించాలి. అవినీతి ఎక్కడ..ఏ రూపంలో ఉన్నా విచారణ జరగాల్సిందే. నిజాయితీగా దీనికి పూనుకోవాలి. అక్రమార్కులను చీల్చి చెండాడాలి. అంతేగానీ కేవలం విపక్ష పార్టీల అవినీతిని ఎత్తిచూపుతూ..తమ పార్టీకి చెందిన వారి అవినీతి గురించి మాట్లాడకపోవడం కూడా అవినీతి కిందే లెక్కకట్టాలి. ఇకపోతే ప్రజలంతా మన ప్రజాస్వామ్యం సక్రమంగా మనుగడ సాగిస్తున్నదా లేదా అన్న ఆలోచన చేయాలి. పాలకులు నిజాయితీ గా ఉంటున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఓట్లను అమ్ముకోవడంతో వారు మన నెత్తిన ఎక్కి కూర్చుంటున్నారు. అధికారం దక్కగానే వారు తీసుకునే నిర్ణయాలకు మనం బలవుతున్నాం. వారు విదిల్చే తాయిలాలకు లొంగడం వల్ల మనలను అమాయకులను చేసి ఆడిస్తున్నారు. ఇవన్నీ ప్రజలుగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఓటేసే ముందు..వేసిన తరవాతా నేతల తీరు గురించి ఆలోచించాలి. వారి కుట్రలకు ప్రజలు బలిపశువులు కాకూడదు.

# నేటినుంచి కెసిఆర్ బస్సుయాత్ర

**బస్సుకు తెలంగాణ భవన్‌లో పూజలు**

హైదరాబాద్,ఏప్రిల్23( అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్టులు


**ఇప్పుడు రెండో పార్ట్ మొదలయ్యిందన్న కెటిఆర్**

రంగారెడ్డి,ఏప్రిల్23( అక్షరంన్యూస్) )

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్-1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్-2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

**పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వినతి**



హైదరాబాద్,ఏప్రిల్23 అక్షరంన్యూస్)

:పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం తెలంగాణలోని పలు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేశారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎకస్ నేతలు, తదితరులు ఉన్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా ఆత్రం సక్కు రెండు సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజర్షి షాకు అందజేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంటులో తెలంగాణ హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా మాలోతు కవితరెండు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె సెట్లతో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే వచ్చే ప్రయోజనం ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

### బలమైన గాయాలతో వ్యక్తి మృతి

పెద్దపల్లి,ఏప్రిల్23( అక్షరంన్యూస్)

పెద్దపల్లి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఇప్పలపల్లి శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్యప్లలెకు చెందిన ఉప్పుల దేవేందర్(33)ద్విచక్ర వాహనం పై నుంచి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవేందర్ సోమవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్‌కి వెళ్లి స్వగ్రామమైన మల్యాల గ్రామ పరిధిలోని జగ్గయ్య ప్లలెకు వస్తుండగా ఇప్పలపల్లి శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ యాదవ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, మృతునికి భార్య జ్యోతి, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. దేవేందర్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

## బైక్‌పై నుంచి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**యువకుడు దుర్మరణం**

హైదరాబాద్,ఏప్రిల్ 23( అక్షరంన్యూస్)

హైదరాబాద్ నగరంలోని ఉప్పల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా అది స్కిడ్ అయింది. దీంతో బైక్ వెనుకాల దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ఆ యువకుడి పైనుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. కొడుకు మృతదేహాన్ని చూసి అతని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ బంగారం, వెండి

తిరుపతి,ఏప్రిల్ 23( అక్షరంన్యూస్)

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో నగదు, బంగారం భారీగా పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలోనే.. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బుధనం దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా.. కారులో భారీగా బంగారం, వెండి పట్టుబడ్డాయి. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదు తరలిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

## శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయండి

**-మండల అధ్యక్షుడు, వైనాల రాజు.**



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఎప్రిల్23/ అక్షరం న్యూస్: మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటనను విజయవతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కమాన్పూర్ మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటించనున్నారని ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఎప్రిల్23/ అక్షరం న్యూస్: కొద్ది రోజుల క్రితం ప్రకటించిన 5వ తరగతి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాలలో 9మంది విద్యార్థులకు గాను 9 మంది సీట్లు సాధించడం చాలా గొప్ప విషయం అని ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులైన చోప్పరి తిరుపతి , మేరుగు రాజమౌళి మరియు కోరండ్ల సృజన గార్లను మంగళవారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశంలో ఘనంగా సన్మానంచారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ముకుంద శ్రావణ్ కుమార్ , బాలు, రమేష్, కుమార్ , స్రవంతి, మమత, లావణ్య, శ్రీవాణి, అనూష, శ్యామల, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సామ ఇంద్రపాల్ రెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : ఎర్రబోడ గ్రామ ప్రజల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమం సీనియర్ లీడర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగగా బస్తీ, కాలనీవాసులు తమ కాలనీలలో ప్రధాన సమస్యలుగా కరెంటు తీగలు ఇంటి పై నుంచి వ్రేలాడుతుండడంతో ఎప్పుడు ఏమైవుతుందో అని ప్రమాదకరంగా మారడంతో పాటు, అదనపు అంతస్తుల నిర్మాణం కు అడ్డుగా వైర్లు ఉండటం తో నిర్మాణం చేపట్టకపోవడం, స్ట్రీట్ లైట్లు,దహన సంస్కారాలకు పబ్లిక్ బోర్లు లేకపోవడం, ఇక్కడి ప్రజలకు కమ్యూనిటీ హాలు, సమైక్య పొదుపు సంఘము, బస్తీ దవాఖాన, అంగన్వాడి భవనాలు నిర్మించాలని ,బస్తీ ప్రజలు సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లోని పథకాలు గడపగడపకు అందిస్తానని హామీ ఇచ్చారు.

## సీఎంతో కలిసి మరోసారి నామినేషన్ వేస్తా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

**మొదటి సెట్ నామినేషన్ దాఖలు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఆయన తన కుటుంబ సభ్యులు, ఆప్తులతో కలిసి రాజేంద్రనగర్ లోని రిటర్నింగ్ కార్యాలయంలో మొదటి సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి 50000 మందితో ర్యాలీగా వచ్చి మరోసారి నామినేషన్ వేనున్నట్లు పేర్కొన్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో మంచి రోజు కావడంతో నామినేషన్ వేసినట్లు ఆయన వెల్లడించారు. తను ఎంతో నిస్వార్ధంగా కొన్ని సంవత్సరాలుగా సేవ చేస్తున్నట్లు వివరించారు. భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ ఇన్ భీం భరత్, కస్తూరి నరేందర్, రంజిత్ రెడ్డి భార్య సీతారంజిత్ రెడ్డి, కుమారుడు ఆర్యన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ తో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మంగళవారం రాజేంద్ర నగర్ లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడానికి ర్యాలీగా మాజీ మంత్రి కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్యతో కలిసి మణికొండ మునిసిపాలిటీ నుంచి బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణా రెడ్డి, అధ్యక్షులు బీ రాములు ఆధ్వర్యంలో కౌన్సిలర్ లు నాయకులు, కార్యకర్తలు, బారి ఎత్తున ర్యాలీ లో పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను త్వరిగతిన అమలు చేయాలి**
- **రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలి....**
- **రైతు పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర కల్పించాలి**
- **రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : పశ్య పద్మ**




భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.23/ అక్షరం న్యూస్‌బీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను త్వరిగతిన అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో రైతు సంఘం (ఏ.ఐ. కేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా బ్రష్టు పట్టించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందని దానికి నిదర్శనమే రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని రైతుల విరోచక పోరాట ఫలితంగా వెనక్కి తగ్గినప్పటికీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అందించేందుకు తీవ్రమైన కృషి చేస్తుందని విమర్శించారు. వేదికలపై రైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని కోరారు. రైతుల సమస్యల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సిగ్గుచేటు అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రైతులకు అనేక హామీలను ఇచ్చిన మోడీ వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని బ్రష్టు పట్టించే ప్రయత్నాలు కొనసాగిస్తూ వస్తున్నారని ఇప్పుడు ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో కనీసం రైతుల ఊస ఎత్తకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల ముందున్న ఏకైక మార్గం వ్యవసాయ రంగాన్ని బ్రష్టు పట్టించి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దదింపటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర నరేంద్ర, జిల్లా ఆఫీసు బేరర్స్ కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, చిరు మామిడి వెంకటేశ్వరరావు, గూగులోత్ రామచందర్, సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి, కమటం సురేష్, కోటి నాగేశ్వరరావు, రామచందర్, తదితర రైతు సంఘం నాయకులకు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో లక్కీ డీప్ ద్వారా విద్యార్థుల ఎంపిక




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.23/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు మరియు ఆర్.ఎల్.సి.ఎం.జె అరుణ కుమారి పర్యవేక్షణలో నాన్ మైనారిటీ విద్యార్థినీలకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ నబీబి మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంటుకు మొత్తం 37 నామినేషన్లు దాఖలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గ స్థానానికి మంగళవారం 14 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన ఎం సిపిఐ (యు) పార్టీ, బి ఎల్ ఎఫ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో వనం సుధాకర్ రెండవ సెట్, బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ 3వ, 4వ సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారని తెలిపారు. వీరితో పాటు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా గోనె శ్రీనివాస్ రెడ్డి, సోషల్ జస్టిస్ పార్టీ అభ్యర్థిగా ఫణి ప్రసాద్ కటకం, స్వతంత్ర అభ్యర్థిగా సప్తగిరి విశ్వకర్ణ, స్వతంత్ర అభ్యర్థిగా ఉమేష్ బోయా, స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ పాషా, బ్లు ఇండియా పార్టీ అభ్యర్థిగా చింతలగారి వెంకట స్వామీ, అలెయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) శ్రీదేవి, స్వతంత్ర అభ్యర్థిగా గోవింద్ లాల్, స్వతంత్ర అభ్యర్థిగా మర్క సతీష్ సాగర్, యుగ తులసీ పార్టీ అభ్యర్థిగా బింగి రాములు, ఒక్కొ సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటి వరకు మొత్తం 37నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మునిసిపాలిటీలో నీ హనుమాన్ ఆలయాలలో నిర్వహించినా పూజా కార్యక్రమాలలో మునిసిపాలిటీ బీ ఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణా రెడ్డి, అధ్యక్షులు రాములు, సినియర్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 23, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో సింగరేణి పంపు ఆపరేటర్ గా పదవీ విరమణ పొందిన ఎలగందుల మల్లేశం రాజేశ్వరి దంపతుల నలభై ఒకట వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి మల్లేశం మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, ఎన్ని దానాలు చేసినా రాని పుణ్యం,కేవలం అన్నదానం చేయడం ద్వార లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎండి రఫీ, కొలిపాక రవీందర్,తొర్రి కొండ ప్రభాకర్, చొప్పరి సుమన్ న్యాతరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం : నార్సింగి మున్సిపల్ చైర్మన్ రేఖ యాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ రేఖ యాదగిరి అన్నారు. వట్టినాగులపల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చైర్మన్, సీనియర్ లీడర్లు కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రేఖా యాదగిరి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు విశేష ఆదరణనూ కలిగి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్, మాజీ ఎంపీపీ మల్లేష్, విష్ణువర్ధన్, బక్కని సాయి, సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : శ్రీ బాలాంజనేయ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి అలంకరణ, మరియు చంద్రం, భజన కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులు అందరిపై ఉండి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ భూనీల సమేత మానేటి రంగనాయక స్వామి కు పొన్న సేవ...



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 23, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం లోని నీరుకుల్లా వేగురుపల్లి గ్రామాల మధ్యలో మానేటి నది తీరాన వెలిసిన శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో పౌర్ణమి తిథిని పురస్కరించుకొని మంగళ వారం రోజు పొన్న సేవ జరిగింది. ఉదయం స్థాపిత దేవతారాధన, నిత్యాహవనం బలిహరణం, రాత్రి నిత్యావనం బలిహరణం జరిగాయి. శ్రీ కృష్ణ అవతారంలో కృష్ణుడు పొన్న చెట్టు మీద కూర్చుండి గోపికల వస్త్రాలను అపహరించడం, వారిని ఆటపట్టించడం జరుగుతుంది. పొన్న సేవ తదనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న భజన కార్యక్రమంలో నీరుకుల్లా వేగురపల్లి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఆలయ ప్రధానార్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు గోవర్ధనగిరి రాజకుమార్ ఆచార్యులు గోవర్ధనగిరి మను క్రిష్ణ , నీరుకుల్లా సర్పంచ్ విజయేందర్, వేగురుపల్లి సర్పంచ్, ఆలయ కమిటీ, పెరుమారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, దామోదర్ రావు భక్తులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ నామినేషన్ దాఖలకు హాజరైన నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీ ఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపొందడం ఖాయమని బీజేఎంసీ అంతారం నరేష్ కుమార్ అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ మంగళవారం వేసేందుకు రాజేంద్రనగర్ రావడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు నరేష్ అధ్యక్షతన తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, బొర్రా రాందాస్, నవాబ్ ముంతాజ్, మలాకిరత్నం, విష్ణు రెడ్డి, జగదీష్, రజాక్, వెంకటేష్, సాదిక్, మల్లేష్ యాదవ్, సుమన్, రాజు, రాముడు, చందు, గణేష్ యాదవ్, సుందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ అక్రమ మద్యం మరియు డబ్బు రవాణా ను అరికట్టాలి

**జిల్లాలో ఇప్పటివరకు వరకు 19,000 లీటర్ల మద్యం సీజ్ జిల్లా కలెక్టర్: ప్రియాంక అల**

**ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి ఏలూరు జిల్లా కలెక్టర్ : ప్రసన్న వెంకటేష్**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఏప్రిల్.23/ అక్షరం న్యూస్‌బీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం మరియు డబ్బు రవాణాను అరికట్టాలఅని ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏలూరు, భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం కలెక్టర్లు గూగుల్ మీట్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఎన్నికలవేళ అక్రమ మద్యం మరియు డబ్బును అరికట్టాలని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పుడు వరకు 19,000 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని, చెక్ పోస్ట్ లో వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద మద్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని, పోలీస్ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో తనిఖీలు చేసి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బోగస్ ఓటింగ్ ను నివారించేందుకు చివరి 48 గంటల కాలంలో అంతర్ రాష్ట్ర సరిహద్దులలో ఓటర్ల పటిష్టమైన తనిఖీ చేపడతామని తెలిపారు. సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి చెక్ పోస్ట్ ఏర్పాట్లు చేసామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 74 లక్షల నగదును సీజ్ చేసినట్లు అందులో 67 లక్షలు విడుదల చేయగా మొత్తం 28 కేసులు నమోదు చేయగా అందులో 23 కేసులు విడుదల చేయగా మిగిలిన 5 పురోగతిలో ఉన్నాయని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికలు సూపరింటెండెంట్ ధారా ప్రసాద్, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, కమర్షియల్ టాక్స్ అధికారిణి సింధు, డి సి ఓ ఖుర్షీద్, సేల్స్ టాక్స్ అధికారిణి మేరీ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోశాల షెడ్డుకు ఆర్థిక సహాయం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఎప్రిల్ 23, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణంలోని గోశాల షెడ్డు నిర్మాణానికి సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ 50వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలపు వేడి తీవ్రత తో ఆవులు ఇబ్బంది పడుతున్నట్లుగా తమ దృష్టికి గోశాల నిర్వహకులు తీసుకు రావటం తో షెడ్డు నిర్మాణం కోసం తమ వంతు సహాయం అందించామని తెలిపారు. పట్టణంలోనీ గోశాలను,గోవులను, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు బండారి సూర్యం యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కు కృష్ణా నీళ్లు తేవాలంటే బి ఆర్ ఎస్ ను గెలిపించండి

- **పాలమూరు కు జాతీయ హెూదా కావాలి**
- **రంజిత్ రెడ్డి తల్లి లాంటి పార్టీని మోసంచేశాడు**
- **బి ఆర్ ఎస్ కు అత్యధిక సీట్లు ఇవ్వండి**
- **కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుందాం**
- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **బిఆర్ఎస్ అభ్యర్థి తరుపున భారీ ర్యాలీ**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్, బిజెపి పార్టీలకు తెలంగాణ ప్రజలు తాగిన బుద్ధి చెప్పడం ఖాయమని బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో విజయం అందిస్తే ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపిలకు దీటుగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఆయన మంగళవారం రాజేంద్రనగర్ లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో దేశానికి ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ఎన్డీఏ దేశానికి ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణకు, చేవెళ్ల ఏం చేసిందని ప్రశ్నించారు. చేవెళ్ల నియోజకవర్గం కృష్ణ నీళ్లు తీసుకొస్తామని అన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు ఎన్డీఏ ప్రభుత్వం ఎందుకు జాతీయ హెూదా ఇవ్వలేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన రంజిత్ రెడ్డి తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశారని, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దారాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

రాముడు అందరి వాడు

శ్రీరాముడు అందరివాడని, ఆయన దేవుడు అని కేటీఆర్ అన్నారు. రాముడి తో ఇబ్బంది లేదని బిజెపితోనే ఇబ్బంది అన్నారు. బిజెపి ఓడిపోయిన కూడా రాముడికి వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. పదేళ్ల క్రితం క్రూడ్ ఆయిల్ వంద డాలర్లు ఉండగా ఇప్పుడు 84 డాలర్లు ఉందని, మరి పెట్రోల్ రేట్లు ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమికి 200 చొప్పున సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీకి 10 నుంచి 12 సీట్లు ఇస్తే కేంద్రంలో చక్రం తిప్పుతుందన్నారు. మనకు కావలసిన వాటిని సాధించుకోవచ్చు అన్నారు. బలహీన



వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. పరుగెత్తుకుంటూ రెండు లక్షల రూపాయలు తెచ్చుకోవాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడేమో రుణమాఫీకి ఆగస్టు 15 అంటూ కొత్త గడువు చెబుతున్నారని ఆక్షేపించారు. 11 జీవోను తమ ప్రభుత్వమే ఎత్తివేసిందని తెలిపారు. దాంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. కేటీఆర్ ర్యాలీలో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పార్టీ సీనియర్ నేత స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులన్నీ వారంలో రోజుల్లోగా పూర్తిచేయాలి

### మణుగూరు మరియు పినపాక మండలాల్లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల విస్తృత పర్యటన

భద్రాద్రి జిల్లా /మణుగూరు/ ఏప్రిల్.23/ అక్షరం న్యూస్ బీమణుగూరు మరియు పినపాక మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మరియు పార్లమెంటు ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాండురంగాపురం ఎంపియుపిఎస్ నందు జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మరియు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ మంచినీటి కోసం నిర్మిస్తున్న సంపును పాఠశాలకు దూరంగా కాకుండా దగ్గరగా నిర్మించాలని, పాఠశాలలో పనులన్నీ వారంలో రోజుల్లోగా పూర్తిచేయాలని ఏ ఏ పీ ఎస్ చైర్మన్ మరియు మండల అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు కేవలం 38 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని రాబోయే విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేరేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాండురంగాపురంలో మహిళలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది మహిళలు అక్కడ 10 ఇళ్లకు నెలరోజులుగా నీళ్లు రావడంలేదని కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీ రెండు రోజుల్లో పైప్ లైన్ వేసి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.





### సుందరయ్య నగర్ గొత్తి కోయల ఆవాసములను సందర్శించిన జిల్లా కలెక్టర్

సుందరయ్య నగర్ గొత్తి కోయల ఆవాసములను సందర్శించి తాగునీటి సదుపాయాలు పాఠశాల వసతులు మరియు వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుందరయ్య నగర్ అంగన్వాడి పాఠశాల నందు టీచర్ పోస్ట్ కాళీ ఉన్నదని గుర్తించిన జిల్లా కలెక్టర్ మూడు రోజుల్లో డిప్యూటేషన్ పై వేరొక టీచర్ ను నియమించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాత గుంపులో నీళ్లు రావడం లేదు అని తెలుపగా వెంటనే చేతి పంపు లేదా ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని కల్పించాలని ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు. సుందరయ్య నగర్ గ్రామస్తులు వారి ఆవాసము నుండి అకినేపల్లి మల్లారం వరకు రోడ్డు కావాలని కలెక్టర్ ను అడగగా ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి నూతన పనులు చేపట్టకూడదని కాబట్టి ఎన్నికల పూర్తి అయిన అనంతరం రోడ్డు నిర్మాణం చేపడతామని కలెక్టర్ తెలిపారు.

### జానం పేట ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

జడ్పీహెచ్ఎస్ జానంపేట నందు జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మరియు ఎన్నికలు నిర్వహించ బడే రూములను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించబడే రూములో నందు ఏవైనా చిన్న చిన్న రిపేర్లు ఉన్నచో వెంటనే పూర్తి చేసి ప్రతి రూమ్ లో నాలుగు లైట్లు నాలుగు ఫ్యాన్లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పనులన్నీ వారం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మణుగూరు మండలంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పీహెచ్ఎస్ మణుగూరు నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు మరియు పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి, ఓకే ఆవరణంలో స్ట్రాంగ్ రూమ్, మరియు పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్లు ఉన్నందున తగిన విధంగా భారీ కేడింగ్ చేయవలసిందిగా తాసిల్దార్ సూర్యనారాయణ ఆదేశించారు. తాగునీటి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, మిషన్ భగీరథ నలిని, పినపాక తాసిల్దార్ టి సూర్యనారాయణ, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, ఎంఈఓ లు, ఏపిఎం లు, ఏపీవోలు, ఈసీలు, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం పట్టణంలో కరెంటు పునరుద్ధరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

- ప్రకృతి విపత్తు వల్ల దెబ్బతిన్న ప్రభావిత ప్రాంతాల్లో కూనంనేని విస్తృత పర్యటన...
- విపత్తులో ఇండ్లు కోల్పోయిన పేదలకు పరిహారంతోపాటు పక్కా గృహాలు మంజూరు చేయాలి....
- పంట నష్టంపై సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందించాలి ....
- కూలి లైన్, గాజులరాజం బస్తి, హనుమాన్ బస్తి, బూడిదగడ్డ ఏరియాల్లో రెండో రోజు పర్యటించిన ఎమ్మెల్యే : కూనంనేని

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.23/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం పట్టణం పరిధిలోని వర్ష ప్రాభావిత ప్రాంతాల్లో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు రెండో రోజైన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. గాజులరాజం బస్తి, బూడిదగడ్డ, కూలీలైన్, హానుమాన్ బస్తిల్లో ఈదురుగాలలు, వడగండ్ల వానతో దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించి జరిగిన నష్టాన్ని బాదితులను అడిగి తెలుసుకున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపట్టిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను పరిశీలించారు. నిర్విరామంగా పనులు కొనసాగించి విద్యుత్ సరఫరాను సత్వరమే పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల కురిసిన వడగండ్ల వాన, ఈదురుగాలులతో తీవ్ర నష్టం వాటిల్లిందని, పేదల ఇండ్లు, గుడిసెలు నెలమట్టమై నిరాశ్రయులుగా మారారని, వీరికి పునరావాసం కల్పించడంతోపాటు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల మంజూరులో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాజులరాజం బస్తిలో ఇంటి రేకు మీదపడి గాయాలపాలైన దేవమ్మను పరామర్శించారు. జిల్లా వ్యాప్తంగా 278 విద్యుత్ స్తంబాలు కూలిపోయాయని, 48 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతున్నాయని అధికారులు





ప్రకటించారని, వీటి పునరుద్ధరణ దాదాపుగా పూర్తికావచ్చిందని తెలిపారు. మంగళవారం సాయంత్రంలోపు సాధారణ పరిస్థితులకు తీసుకొచ్చే విధంగా విద్యుత్ శాఖ శ్రమించాలని కోరారు. ఈదురుగాలులతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, అదేవిదంగా దాల్వ వరి సాగుచేసిన రైతులకు నష్టంవాటిల్లిందని, ఈ నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ఉన్నారు.

## హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి : కొండ విశ్వేశ్వర్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ : హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతి పండుగ పురస్కరించుకొని రాజేంద్ర గారి నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ, రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీ, డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో శ్రీ హనుమాన్ దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అదేవిధంగా హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి, విజయం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ రాజ్, మున్సిపల్ ప్రెసిడెంట్ దేవేందర్, రాజేందర్ రెడ్డి, పొలం ప్రదీప్ కళ్యాణ్ రెడ్డి, జగ్గారెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బండి సంజయ్ చొప్పదండి పర్యటన ను విజయవంతం చేయండి

**-బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**

**-శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే బీజేపీ పార్టీ కార్యక్రమం కి**

**-హాజరు కానున్న ఎంపీ బండి సంజయ్**



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి బుధవారం రోజున కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పర్యటించనున్నారు.

బుధవారం ఉదయం 9 గంటలకు చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో కి జరిగే పార్టీ కార్యక్రమం కి బండి సంజయ్ వస్తున్నారని, ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నుండి యువకులు బిజెపి లో జాయిన్ అవుతున్నారని, కావున ఈ కార్యక్రమం ని విజయవంతం చేయగలరని బీజేపీ నాయకులను,కార్యకర్తలను ప్రజలను బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ కోరారు

## లింగయ్య ను పరామర్శించిన బిజెపి నాయకులు



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 23(అక్షరం న్యూస్) కోహెడ మండలం కూరేళ్ల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బిజెపి దళితమోర్చా జిల్లా నాయకుడు చిట్యాల లింగయ్య అనారోగ్యంతో హాస్పిటల్ చేరి చికిత్స పొంది అయి క్షేమంగా ఇంటికి వచ్చిన ఆయనను బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్, మండల కార్యదర్శి గాజుల వేంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు కొండేటి నగేష్, మాజీ వార్డు మెంబర్ బండారు నరేష్, బూత్ అధ్యక్షుడు చిట్యాల ఐలయ్య, తదితరులున్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రామసహాయం రఘురామిరెడ్డి నామినేషన్..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్)

లోక్ సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డికి చెందిన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను మద్దినేని స్వర్ణ కుమారి, నిరంజన్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, నూకల నరేష్ రెడ్డి, డాక్టర్ కోట రాంబాబు, రాముర్తి నాయక్, ఎండి. ముస్తఫా, మలీదు జగన్, జొన్నలగడ్డ రవి, రమేష్ లు దాఖలు చేశారు.

## ఆదర్శ రైతు పడతపల్లి మల్లేశం కి సన్మానం



- గంగాధర మండలం మల్లాపూర్ కి చెందిన
- ఆదర్శ రైతు పడితపల్లి మల్లేశం కి సన్మానం

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ కి చెందిన ఆదర్శ రైతు అవార్డు గ్రహీత పడితపల్లి మల్లేశం ను కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సన్మానించి అభినందించారు.సాటి రైతులకు సాగు మెలుకువలు నేర్పించాలని రసాయన రహిత వ్యవసాయం విస్తృత పరచాలని ఆయన కోరారు.

## ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గా మాడుగుల ప్రవీణ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మాడుగుల ప్రవీణ్ ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాడుగుల ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్, పురుమల్ల శ్రీనివాస్, జిల్లా ఎమ్మెల్యేలకు, జిల్లా ప్రతినిధులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

స్నేహితులైన టాలీవుడ్ హీరోలు అల్లరి నరేశ్,నాని 'ఆ ఒక్కటీ అడక్కు' ట్రైలర్ విడుదల వేడుకలో సందడి చేశారు. నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రమిది. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌కు నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేశ్ ఎక్కువగా తన చిత్రాల ఈవెంట్లకు నన్ను రమ్మని అడగడు. ఈ సినిమాకి పిలిచాడంటే అది తన మనసుకు ఎంత దగ్గరైందో అర్థమైంది. ఈ సినిమా టైటిల్‌తోనూ తనకు ఎమోషనల్ కనెక్షన్ ఉంది. నరేశ్‌ని కామెడీ నుంచి కాస్త బ్రేక్ తీసుకోమని ఒకానొక సమయంలో పట్టుబట్టా. తను ప్రతిభావంతుడు. అలాంటివాడు విభిన్న నేపథ్య కథల్లో నటిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే అలా చెప్పా. కానీ, ఇప్పుడు ఈ సినిమా ట్రైలర్ చూశాక 'ఇతడి కామెడీని నేను మిస్ అయ్యానా?' అని అనిపించింది. ఇతర జానర్ చిత్రాల మధ్యలో హాస్య ప్రధాన సినిమాలు ప్లాన్ చేసుకో అని నాని నరేశ్‌కు సూచించారు. అభిమానులు 'జెర్సీ' సీక్వెల్ గురించి అడగ్గా.. 'జెర్సీలో నా పాత్ర పూర్తయింది కదా. జెర్సీ 2 ఎవరితో చేస్తారో చేసుకోండి' అంటూ నవ్వులు పూయించారు. నరేశ్ మాట్లాడుతూ.. అన్ని విభాగాల వారు కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. చాలాకాలం తర్వాత కామెడీ ఫిల్మ్‌తో మీ ముందుకొస్తున్నా. ఈ వేసవిలో మిమ్మల్ని తప్పకుండా నవ్విస్తా అని అన్నారు. 'సుడిగాడు' సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలున్నాయని చెప్పారు.

## త్రినాథరావు దర్శకత్వంలో సందీప్ కిషన్

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్‌కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్‌కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్ట్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ క్లాప్‌నివ్వగా, విజయ్ కనకమేడల కెమెరా స్విఛాన్ చేశారు. అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు. 30వ సినిమాగా రూపొందనున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా నిర్మాత. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, కథనం, మాటలు అందిస్తున్నారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషన్‌లో పలు విజయవంతమైన సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. సందీప్ ఇందులో డిఫరెంట్ కేరక్టర్‌లో కనిపించనున్నారని, అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్ బ్యానర్‌లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన చిరు

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

మెగాస్టార్ చిరంజీవికి హనుమంతుడు అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొణిదెల శివ శంకర వరప్రసాద్ గా ఉన్న అతడి పేరుని హనుమన్ మీద ఇష్టంతో చిరంజీవిగా మార్చుకున్నాడు. అయితే నేడు హనుమాన్ జయంతి ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా మెగాస్టార్ కూడా హనుమ జన్మదినం పురస్కరించుకుని తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాడు. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు ! ఆ హనుమంతుడి అకుంఠిత దీక్ష , కార్యదక్షత,సూక్ష్మ బుద్ధి, ధైర్య సాహసాలు మనందరికీ ఎల్లపుడూ స్ఫూర్తి దాయకం అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. దీనితో తాను నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర సెట్స్ నుంచి హనుమంతుడి ఫొటో పంచుకున్నాడు.

## అల్లు అర్జున్‌పై పొన్నప్ప ప్రశంసలు

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై కన్నడ నటుడు తారక్ పొన్నప్ప ప్రశంసలు కురిపించారు. 'కేజీఎఫ్'తో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'పుష్ప2'లో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. బన్నీతో కలిసి నటించిన అనుభవాన్ని ఈ సందర్భంగా షేర్ చేసుకున్నారు.'పుష్ప ది రూల్'లో నాకు అల్లూఅర్జున్ తో యాక్షన్ సన్నివేశాలున్నాయి. గతంలో స్టంట్స్ చేసిన అనుభవం నాకు లేదు. ఫైట్ సీక్వెన్స్ చేసేటప్పుడు ఆయన ఎన్నో కొత్త విషయాలను చెప్పారు. స్క్రీన్క పై నిపించే విధానంలో పలు సలహాలు ఇచ్చారు. బాడీ పొజిషన్స్ గురించి చెప్పారు. ఆయనకు డ్యాన్స్, స్టంట్స్‌పై ఉన్న అద్భుతమైన పరిజ్ఞానం చూసి ఆశ్చర్యపోయాను. ఆయన గొప్ప నటుడు' అని కితాబిచ్చారు. 'పుష్ప: ది రైజ్'కి పాన ఇండియా స్థాయి సూపర్‌హిట్ కావడంతో దానికి కొనసాగింపుగా తెరకెక్కుతున్న 'పుష్ప: ది రూల్'పై మరింత దృష్టి పెట్టారు సుకుమార్ టీమ్. మొదటి భాగాన్ని మించి ఈ చిత్రం ఉండాలని ఆహర్నిశలు కష్టపడుతున్నారు. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్ కీలక పాత్రధారులు. ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది.

## డబుల్ ఇస్మార్ ఆలస్యానికి ఎవరు కారణం ?

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి హీరో రామ్ కారణమని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టి కూర్చున్నాడని, కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. రామ్ ఇలా చేశాడా అంటూ..ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి భారీ విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇండస్ట్రీ, ట్రేడ్ వర్గాలు ఆ స్థాయి విజయం సాధిస్తుందని ఊహించలేదు. దర్శకుడు పూరి జగన్నాథ్ 'టెంపర్' తర్వాత తీసిన ఏ సినిమా కూడా సరిగా ఆడలేదు. టెంపర్ తర్వాత వరుస ఫాపులు ఉన్నా, అతని కమిట్‌మెంట్ మీద రామ్ నమ్మకం ఉంచారు. అయితే అతని నమ్మకం వమ్ము కాలేదు. ఇస్మార్ శంకర్‌తో రామ్‌కి బ్లాక్‌బస్టర్ ఇచ్చారు. ఆ తర్వాత 'లైగర్'తో పూరి భారీ డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. అయినా రామ్ అతనితో సినిమా చెయ్యడానికి రెడీ అయ్యారు. 'ఇస్మార్ట్ శంకర్'కు కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' మొదలుపెట్టారు. టాలీవుడ్‌లో సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీ ప్రకటించే ఏకైక దర్శకుడు పూరి. అత్యంత వేగంగా సినిమా పూర్తి చేసే ఆయన ఈ చిత్రాన్ని పూర్తి చేయడానికి చాలా టైమ్ తీసుకుంటున్నారు. అయితే అందుకు కారణం రామ్ అని రూమర్స్ మొదలయ్యాయి. 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ ఆగడానికి రామ్ రీజన్ అని, రెమ్యూనరేషన్ ఇస్తే గానీ మిగతా షూటింగ్ చెయ్యనని పట్టుబట్టినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే అసలు విషయం అది కాదని, మ్యాటర్ వేరే ఉందని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'కు ఇంత రెమ్యూనరేషన్ అని ముందు మాట్లాడుకున్నా హీరోకి టోకెన్ అడ్వాన్స్ తప్ప ఇంకేమీ ఇవ్వలేదని సమాచారం. అయినా డబ్బుల కోసం చూడకుండా రామ్ షూటింగ్ దాదాపుగా పూర్తి చేశారు. నిర్మాతలపై భారం తగ్గించడానికి ప్రాఫిట్ షేరింగ్ బేసిస్ మీద 'డబుల్ ఇస్మార్ట్' చెయ్యడానికి అంగీకరించాడట. ఇది అసలు మ్యాటర్ అని ఇన్సైడ్ వర్గాల నుంచీ సమాచారం.అయితే షూటింగ్ ఆగడానికి వేరే కారణాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్ అంత బాగోలేదు. డిజిటల్, శాటిలైట్ రైట్స్ ఊపు ఇంతకు ముందు ఉన్నట్లు ఇప్పుడు లేదు. ఎలక్షన్స్ సమయం కావడంతో ఫైనాన్స్ కాస్త కష్టంగా మారింది. అందువల్ల, షూటింగ్ ఆగిందని యూనిట్ సభ్యుల నుంచి సమాచారం.

# కల్కిలో అశ్వత్థామగా అమితాబ్



హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

మహాభారతంలోని ఒక పాత్ర అశ్వత్థామ. సప్త చిరంజీవులుగా పేరుగాంచిన అశ్వత్థామ, బలిచక్రవర్తి, వ్యాస మహర్షి, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడులలో అతను ఒకడు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' ఇందులో ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నట్లు తెలుపుతూ ఆయన పాత్రను పరిచయం చేసింది. శరీరంపై గాయాలతో, చిరిగిన వస్త్రాలు కట్టుకుని అమితాబ్ కనిపించారు. ఒక షాట్‌లో యంగ్ అమితాబ్ నుదుటిపై మణి కనిపిస్తుంది. 'ద్వాపర యుగం నుంచి దశావతారం కోసం ఎదురు చూస్తున్నా. ద్రోణాచార్య తనయుడు అశ్వత్థామని..' అని అమితాబ్ చెప్పడంతో ఇంతకీ ఎవరాయన అని నెటిజన్లు గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. శ్రీకృష్ణుడు అతనికి ఇచ్చిన శాపం ఏంటన్న ఆసక్తి నెలకొంది.

పాండవులు, కౌరవులకు గురువైన ద్రోణుని ఏకైక కుమారుడు అశ్వత్థామ. అతడి తల్లి కృపి. ద్రోణుడి తపస్సుకు మెచ్చి, శివుని వరం వల్ల అతడు నుదుటిపై మణితో జన్మిస్తాడు. ఆ మణి ప్రభావం కారణం ఇతర మానవులతో పోలిస్తే, ఆకలి, దప్పుల నుంచి రక్షణ పొందగలడు. అర్జునుడితో సమానంగా ధనుర్విద్యలో నైపుణ్యం సాధిస్తాడు.ద్రోణాచార్యుడు పాండవ సైన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడుతున్న సమయంలో ఎదురుగా వచ్చిన ధర్మరాజు 'అశ్వత్థామ హతః..' అని గట్టిగా చెప్పి.. 'కుంజరః' అని నెమ్మదిగా అంటాడు. తన కుమారుడే మరణించాడనుకుని ద్రోణాచార్యుడు యుద్ధంలో అస్త్ర సన్యాసం చేస్తాడు. ఇదే అదనుగా భావించిన దృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యుడిని చంపేస్తాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో కర్ణ దుర్యోధనాదులు, ఇతర కౌరవ సైన్యాన్ని మట్టుబెట్టి మహాభారత యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. తండ్రి మరణం, స్నేహితులైన కౌరవులు నశించడం సహించలేకపోయిన అశ్వత్థామ తీవ్ర కోపంతో తన తండ్రి అనుగ్రహించిన బ్రహ్మ శిరోనామకాస్త్రాన్ని 'అపాండవీయం అవుగాక' అని ప్రయోగిస్తాడు. పోటీగా అర్జునుడు కూడా అదే అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. పెద్దల సూచన మేరకు అర్జునుడు తన అస్త్రాన్ని వెనక్కి తీసుకుంటాడు. అశ్వత్థామ ప్రయోగంతో ఉత్తర గర్భం విచ్ఛినమవుతుంది. అశ్వత్థామ కుటిల బుద్ధికి కోపోద్రిక్తుడైన శ్రీకృష్ణుడు అతడి తలపై ఉన్న సహజ మణిని తీసి శపిస్తాడు. 'ఒంటి నుంచి రక్తం కారుతూ దుర్గంధంతో, ఆహారం దొరక్క మండిపోతున్న శరీరంతో ఈ భూమ్మీదే తిరుగు' అని పేర్కొంటాడు. బ్రహ్మశిరోనామకాస్త్ర ప్రయోగం వల్ల ఉత్తర గర్భంలో మరణించిన శిశువును కృష్ణుడు తన యోగమాయతో ప్రాణంపోసి బతికిస్తాడు. ఆ బిడ్డ పుట్టిన తర్వాత ప్రతి ఒక్కరినీ పరీక్షగా చూస్తుండటంతో అతడికి పరీక్షిత్ అని పేరు పెడతారు. 'కల్కి'లో అమితాబ్ అశ్వత్థామగా కనిపిస్తుండటంతో ఆ పాత్రపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె, కమల్‌హాసన్, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రం రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది.

# ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో జై హనుమాన్

హైదరాబాద్,ఏప్రిల్23(అక్షరంన్యూస్)

తేజ సజ్జ కీలక పాత్రలో ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హీరో ఫిల్మ్ 'హను-మాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు ఈ మూవీకి కొనసాగింపుగా 'జై హనుమాన్' రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తవగా, త్వరలోనే ఈ మూవీ సెట్స్‌పైకి వెళ్లనుంది. మంగళవారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'జై హనుమాన్' మూవీని ఐమ్యాక్స్ 3డీ ఫార్మాట్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాదు, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో వచ్చే ప్రతీ సినిమానూ ఐమ్యాక్స్ 3డీ వెర్షన్‌లోనే తీసుకురానున్నట్లు తెలిపారు. నిప్పులు కక్కుతున్న డ్రాగన్ ఎదురుగా హనుమాన్ నిలబడి ఉన్న పోస్టర్‌ను పంచుకున్నారు. ఇప్పటివరకూ చైనా మూవీలకే పరిమితమైన డ్రాగన్ కాన్సెప్ట్ ఇప్పుడు ఇండియా సినిమాలోనూ అలరించనుంది. మరోవైపు సీక్వెల్‌లో నటించే నటీనటుల ఎంపిక పక్రియను కూడా ప్రశాంత్‌వర్మ వేగవంతం చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్న చిత్రం కావడంతో బాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటుల పేర్లను పరిశీలిస్తున్నారు. 'హను-మాన్' పూర్తిగా బడ్జెట్ పరిమితుల మధ్య తీసినా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఇంత తక్కువ బ్జడెట్ అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చారంటూ విమర్శకులు సైతం టీమ్‌ను మెచ్చుకున్నారు. రాబోయే 'జై హనుమాన్'కు ఆ ఇబ్బంది లేదు. దీంతో తొలి భాగాన్ని మించి ఉండేలా సినిమా తీయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అదే సమయంలో భారతీయ ప్రేక్షకులకు చక్కటి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులోభాగంగానే ఐమ్యాక్స్ 3డీ వెర్షన్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. తాజా ప్రకటనతో సీక్వెల్‌పై మరిన్ని అంచనాలు పెరిగాయి.




# ఢిల్లీ ఫైల్స్ ప్రకటన చేసిన వివేక్ అగ్నిహోత్రి

వివేక్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వచ్చిన 'ది కశ్మీర్ ఫైల్స్' ఎంతగా సంచలనం సృష్టించింతో తెలిసిందే! ప్రస్తుతం ఆయన మరో సంచలనానికి తెరదీస్తూ 'ది దిల్లీ ఫైల్స్'ను ప్రకటించారు. దీనిపై ఆయన తాజా అప్‌డేట్ ఇచ్చారు. 'ది దిల్లీ ఫైల్స్' ఈ ఏడాదిలో సెట్స్ మీదకెళ్లనుందని చెప్పారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వస్తుందని వెల్లడించారు. అయితే ఈ చిత్రంలో పెద్దస్టార్స్ ఎవరూ ఉండరని, కంటెంట్ మాత్రం ఈ చిత్రానికి పెద్ద అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంకా వివేక్ మాట్లాడుతూ 'కొన్ని సంవత్సరాల నుంచి నేను ఎవరూ చెప్పలేని కథలను ప్రపంచం కళ్లకు కట్టినట్లు చూపించడం మొదలుపెట్టాను. వాటిలో మొదటిది 'ది తాష్కంట్ ఫైల్స్'.. ఇది విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రెండోది 'ది కశ్మీర్ ÷ల్స్' ఈ సినిమా. అది ఎంతగా సంచలనం సృ?ష్టించిందో తెలిసిందే! అదే రూట్‌లో నా నుంచి వస్తున్న మూడో చిత్రం 'ది దిల్లీ ఫైల్స్. భావోద్వేగం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈచిత్రం కనెక్ట్ అవుతుంది. అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రానికి కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు' అని అన్నారు. ప్రస్తుతం వివేక్ నవల ఆధారంగా తెరకెక్కుతున్న 'పర్వ'తో బిజీగా ఉన్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహాభారతం ఆధారంగా మూడు భాగాలుగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ఘనంగా కడియం యువసేన సభ్యులు జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా/, రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 23:** రఘునాథపల్లి మండల కడియం యువసేన, రాంబాబు యువసేన సభ్యులు బొమ్మెన భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా బొమ్మెన భరత్ గౌడ్ మారుజోడు రాంబాబు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వడ్లకొండ శివప్రసాద్, నాయకులు, కార్యకర్తలు భూక్య హుస్సేన్ నాయక్, లోనే శ్రావణ్ గౌడ్, రొయ్యల భాస్కర్, హర్షత్( అబ్బు)రొయ్యల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్"జై హనుమాన్" నామస్మరణలతో మారు మ్రోగిన హనుమాన్ దేవాలయాలు

**-సర్దార్ నగర్ గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయములో కిక్కిరిసిన భక్తజనం**
**-హిందు వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**-సందడి చేసిన హనుమాన్ దీక్ష స్వాములు**





**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని హనుమాన్ చిన్న జయంతి వేడుకలను పలు హనుమాన్ దేవాలయ పాలకవర్గాల ద్వారా హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో జై[శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణలతో హనుమాన్ దేవాలయాలు మారుమ్రోగాయి. సర్దార్ నగర్ లోని గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు మరియు 61వ వార్షికోత్సవం ఉదయము 5:00 నుండి సుప్రభాతం మొదలుకొని నిత్యపూజలు, అష్టోత్తర శతకుంభాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, నాగావళి, పుష్పార్చన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారాదన, యజ్ఞం, మూల మంత్ర హవానం, మహాబలి నివేదనము, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, శాంతి పాఠం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే పెద్దబజార్, శాంతినగర్, బి వై నగర్, గాంధీనగర్, నెహ్రూ నగర్, వెంకంపేట్, పద్మానగర్, చంద్రంపేట, రగుడు, విద్యానగర్ మొదలగు హనుమాన్ ఆలయాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

## చిన్నారి వెనూహ్యను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో (నాగబాబు మీ సేవ) గొల్లమందల రవీంద్రబాబు- సుగుణ, దంపతుల కుమార్తె చిన్నారి వెనూహ్యకు అన్నప్రాసన వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతు వేణు, రాకేష్, ,అంబేద్కర్ యువజన నాయకులు కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్సాహంగా లాస్ట్ వర్కింగ్ డే..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు మంగళవారం లాస్ట్ వర్కింగ్ డే కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటుగా పాఠశాలలకు హాజరయ్యారు. పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఉపాధ్యాయులు అందజేశారు. నేటి నుండి జూన్ 11 వరకు 49 రోజులపాటు విద్యార్థులకు సెలవులు ఉండనున్నాయి. భీమదేవరపల్లి మండలం ముత్తారం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. జూన్ 1 నుండి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు, జూన్ 12 న పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని తెలిపారు. లాస్ట్ వర్కింగ్ డే కావడంతో విద్యార్థులు తమ తమ ప్రోగ్రెస్ కార్డులతో ఇండ్లకు గంతులెత్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియదర్శిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి..

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** భద్రాచలం లో కొత్తగ చెపట్టిన కరకట్ట నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పరిశీలించారు.ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వర్షాకాలంలోపు కొత్తగ చెపట్టిన కరకట్ట నిర్మాణ పనులు పూర్తి చేసి భద్రాచలం పట్టణవాసులకు వరద లోపలికి రాకుండా చూడాలని కరకట్ట పనులను త్వర త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులేకుండా చేయాలని కరకట్ట నిర్వహణ ప్రతినిధు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, పోదాం వీరయ్య, పలువురు నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

# అందరికి అందుబాటులో ఉండే నాయకుడు కొప్పుల ఈశ్వర్

**- మంథని ఎన్నికల ఇంచార్జ్ వోరుగంటి రమణారావ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** అందరికి అందుబాటులో ఉండే అనుభవం ఉన్న నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని మంథని బీఆరెస్ ఎన్నికల ఇంచార్జ్ వోరుగంటి రమణారావ్ విమర్శించారు. మంగళవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొప్పుల ఈశ్వర్ ప్రజల మధ్య ఉండే అనుభవం గల ప్రజానాయకుడు అని ఆయన కొనియాడారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను ప్రజలు నమ్మక పోవడంతో కొత్త తరహాలో దేవుళ్ళ మీద ఒట్టేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను చెప్పిన వంద రోజుల్లో అమలు చేయలేక దేవుళ్ళపై ప్రమాణాలెందుకని ఆయన ప్రశ్నించారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించి, తీరా వాటిని అమలు పరచాలేక తప్పించుకునేందుకు మార్గాలను అన్వేషిస్తున్నారనీ దుయ్యబట్టారు. అందులో భాగంగానే హామీలను అమలు చేస్తామని దేవుళ్ళ పై ప్రమాణాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలం గడుపుతున్నారన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను, వంద రోజుల్లో అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధగా అమలు చేస్తారో శ్వేతపత్రని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హామీలను అమలకు ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలను, బడ్జెట్ వివరాలను సవివరంగా వివరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రాన్ని ప్రజాక్షేత్రంలో ఆమోదం పొందితే మేమూ జేజేలు కొడుతూ మిమ్ములను స్వాగతిస్తున్నారు.

పెద్దపల్లి పార్లమెంటరీ వ్యాప్తంగా అన్నా అని పలకరించే కొప్పుల ఈశ్వర్ నీ ప్రజలందరూ అక్కున చేర్చుకొని కేసీఆర్ పాలనుకు బలోపేతం చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేశి రవీందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మ్యాధరవెన కుమార్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పుదారి సత్యనారాయణ, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాపరబోయిన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 23: మండలంలోని వెల్లి, ఆశ్వారావుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సరిపడా టార్పాలిన్లు అందుబాట లో ఉంచేలా చర్యలు తీపుకోవాలని, కొనుగోలు చేసిన దాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని,ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు అనంతరం అదనపు కలెక్టర్ కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేసి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించి మద్దతు ధర పొందాలని, ఎలాంటి అందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని రైతులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో డీఆర్డీవో మొగులప్ప, ఐకేపీ ఎపిఎం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టూరికి ఘన నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే




**ఖమ్మం/వైరా ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ క్రీ.,శే., మట్టూరి వీరయ్య ప్రథమ సంవత్సరీకం సందర్భంగా వారి కుమారుడు మట్టూరి వేంకటేశ్వరరావు వారి మామిడి తోటలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. క్రీ.,శే., మట్టూరి వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నివాళులర్పించారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయ వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలు, ముదుముంతల గంగరాజు, బీడికే రత్నం, పాలకుర్తి నాగేశ్వరరావు, వాడపల్లి రామారావు, కట్ల సంతోష్, ధరావత్ శంకర్, తేజవత్ స్వామి, తోటకూర వీరబాబు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# 25న కరీంనగర్‌లో నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చేయండి

**- హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి**



కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్) బిజెపి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం బొమ్మ శ్రీరాంచక్రవర్తి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ శ్రీనివాసరావు కోహెడ మండలంలోని 50 పోలింగ్ బూత్ అధ్యక్షులకు, కోఆర్డినెటర్స్ కు,బి.ఎల్.ఏ2 లకు, శక్తికేంద్రాల ఎంపిటిసి పరిధిల ఇంఛార్జీలతో విడివిడిగా మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో ఏప్రిల్ 25 న కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీ నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీతో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేస్తున్న ర్యాలీని పెద్దఎత్తున బైక్ లపై ఉదయం 8.గంటల వరకు కరీంనగర్ తరలివచ్చి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, గాజుల వేంకటేశ్వర్లు, కక్కర్ల దామోదర్,రామంచ రాంచంద్రరెడ్డి, దావా శేఖర్, దాసరి వెంకటేష్, కందుకూరి రాములు, వేముల రమేష్, సామల గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి..






**- అదనపు డిఆర్డీవో నూరొద్దీన్**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని అదనపు డిఆర్డీఓ నూరొద్దీన్ తెలిపారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల సమాఖ్య సమావేశాలు ఏర్పాటుచేసి, మహిళా సభ్యులకు ఓటు హక్కు వినియోగం, నైతిక ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బోనకల్, వైరా, నేలకొండపల్లి, సత్తుపల్లి మండలాల్లో సమావేశాలు నిర్వహించి, ఓటుహక్కు పై అవగాహన, చైతన్యం కల్గించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లు, ఆర్ఐలు, ఏపీఎంలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ





**- ఆలయ మర్యాదలతో నామ అర్చకులు స్వాగతం , ప్రత్యేక పూజలు..**

**- నామ అర్చకుల ఆశీర్వచనాలు..**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 23( అక్షరంన్యూస్):** బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని, ,ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి, నామ ను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవల%శీ%దించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ . మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్, నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా, కోలా రాజు, ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు.. ఈ సందర్భంగా కమ్మ సంఘ%శీ% ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

**పెద్దమ్మ తల్లి ఆలయంలో..**

ఈ సందర్భంగా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి, అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి, వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి, దీవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హెూటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి, వారితో మాట్లాడారు.

# వంగర ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్) డాక్టర్ సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్లినిక్ లో మహిళలకు అందించే వైద్య సేవలు, దీర్ఘ కాలిక వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భకోశ వ్యాధులు, థైరాయిడ్, షుగర్, బిపి తదితర వ్యాధులకు టి హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలు పక్కాగా నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది వడదెబ్బ పై ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. ఈజీఎస్ ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల తప్పకుండా పంపిణీ చేయాలన్నారు. ఆ బాధ్యతలను ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు అప్పగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఆసుపత్రుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలకు ముఖ్యంగా ఎండలో పనిచేసే కూలీలకు వడదెబ్బ గూర్చి వివరిస్తూ ఎక్కువ నీరు తాగేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ రహమాన్, డాక్టర్ దినేష్ కుమార్, ఎ. రమేష్, సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, సుజనా, విమల, గౌస్ పాపా, మౌనిక, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజు 11 నామినేషన్లు...

**- స్వీకరించినట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ గౌతమ్ ..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో మంగళవారం ఐదవ రోజున (11) నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థులుగా కట్టకొజ్వల నాగేశ్వరరావు ఒక సెట్, అవుటపల్లి రాంబాబు ఒక సెట్, కాశిమల్ల నాగేశ్వరరావు ఒక సెట్, షేక్ సిరాజోద్దీన్ రెండు సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి రెండు సెట్లు రామసహాయం రఘురాం రెడ్డి తరఫున మద్దినేని స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, బిజెపి పార్టీ నుండి రెండు సెట్లు తాండ్ర వినోద్ రావు తరఫున సుగ్గల వెంకటేశ్వర గుప్తా, గంటల విద్యాసాగర్, సోషలిస్ట్ పార్టీ నుండి షేక్ రైస్ అన్వర్ ఒక సెట్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి కాశిన ఏవిజె. ప్రసాద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# బీజేఎంసీలో మహిళా ఉద్యోగులపై ఉన్నతాధికారి వేధింపులు

**- పది నెలలుగా శారీరకంగా, మానసికంగా బాధిస్తున్నట్లు సీడీఎంఏలో ఫిర్యాదు**

**- వెంటనే విచారణకు ఆదేశించిన ఐఏఎస్ అధికారిణి దివ్య**

**- మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విచారణ**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కీచక పర్వం చోటుచేసుకుంది. మహిళా ఉద్యోగస్తులను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్న పురుష ఉద్యోగిపై మహిళా ఉద్యోగిని ఫిర్యాదు చేసింది. వేధింపులు తట్టుకోలేక సీడీఎంఏ అధికారిణి దివ్యకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరపాలని జల్‌పల్లి కమిషనర్ ఉమను ఆదేశించారు. వివరాల ప్రకారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఓ ఉన్నతాధికారి మహిళా ఉద్యోగిని గత పది నెలలుగా వేధింపులకు గురి చేస్తున్నాడు. మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తుండటంతో విసిగిపోయిన మహిళా ఉద్యోగిని సీడీఎంఏ అధికారిణి దివ్యకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు




స్పందించిన దివ్య విచారణ జరపాలని జల్‌పల్లి కమిషనర్ ఉమను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కార్పోరేషన్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి విచారణను ప్రారంభించారు. సాయంత్రం 7 గంటల వరకు ఈ విచారణ జరిపారు. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ.. బిజిఎంసిలో పనిచేస్తున్న ఒక ఉన్నతస్థాయి అధికారిని గత పది నెలల నుండి తనను వేధిస్తున్నారని అన్నారు. తాను బహిరంగంగా చెప్పుకోలేక లోలోపల కుమిలిపోయేదాని అని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఒక సహ ఉద్యోగి తను చెప్పినట్టు వినకపోతే నీకు నరకం చూపిస్తానని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశరు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోలేక, తను పదేపదే కిందిస్థాయి ఉద్యోగస్తుల ముందు హేళన చేస్తూ అవమానపరిచేవాడని కన్నీరు పర్వతం అయ్యారు. తాను ఈ విషయాన్ని ఎవరికీ చెప్పిన తనకు సహాయం చేయలేదని విధి లేక సిడి ఎంఏలో ఫిర్యాదు చేశానని వెల్లడించారు. పనిచేస్తున్న మహిళా ఉద్యోగులపై తోటి పురుష ఉద్యోగులు ఇలా బయటికి చెప్పుకోలేని మహిళా ఉద్యోగినిలు ఎంతోమంది ఉన్నారని అన్నారు. తాను ఫిర్యాదు చేశానని మరల తనను ఏదో రకంగా వేధించి ఉద్యోగంలో బదిలీ చేయించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మహిళా ఉద్యోగస్తులకు భద్రతా కరువైందని కన్నీటిపర్యంతమయ్యారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన మణికొండ విద్యార్థులు





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 23/ అక్షరం న్యూస్ :** మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2023-24 విద్యాసంవత్సరానికి ఉత్తమ ఫలితాలు సాధించిన ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు పేదింటి విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్య నాయక్ అధ్యక్షతన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉన్నత చదువులకై ఏ విధమైనటువంటి మెలుకువలు నేర్పించాలి ఉన్నతమైన విద్యను అందించే అంశంపై చర్చించారు. లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. అదేవిధంగా టీచ్ ఫర్ ఇండియా ఎన్ జీ ఓ వారు ప్రతి రెండు సంవత్సరాలకు పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విద్యార్థులకు బోధన కల్పిస్తున్నారు. ఇందుకుగాను రెండు సంవత్సరాలు కాలం ముగియడంతో వర్షా రాణి, అనురాధ, ప్రేమ్ కుమార్ లను పాఠశాల తరఫున ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 2024-25 విద్యా సంవత్సరానికి మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నర్సరీ, ఎల్ కే జి, యు కే జీ తరగతులను విద్యాశాఖ మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా స్కూల్ ఆఫీసర్ ఎస్ ఓ ఎం డి. నజీర్, మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శ్రద్ధగా చదివి పాఠశాలకు పేరు తేవాలి



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని శ్రీ ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ చిప్ప భాస్కర్ ప్రధానోపాధ్యాయులు చిప్ప సుజాత అన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి పాఠశాలలో శ్రీ ఆదర్శ స్కూల్ యు పి ఎస్ బ్రాహ్మణపల్లి నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఆటపాటలతో, కరాటే మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఇందులోకరెస్పాండెంట్ చిప్ప భాస్కర్ , ప్రధానోపాధ్యాయురాలు చిప్ప సుజాత మరియూ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, డ్యాన్స్ మాస్టర్ దేవేందర్, కరాటే మాస్టర్ వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నేటి బాలలే రేపటిపౌరులు అనే సంకల్పంతో పాఠశాల నడుపుతున్నామని కరస్పాండెంట్ పేర్కొన్నారు. అలాగే ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. చదివే సమయంలో ఏకాగ్రత వహించాలని మంచి ర్యాంకు తెచ్చుకోవాలని అన్నారు.

## మరుగుదొడ్లనిర్మాణంలోజరిగిన అవకతవకలపై విచారణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 23:** మండల కేంద్రంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై స్వచ్ఛ భారత్ మి షన్ జిల్లా కో-ఆర్డినేటర్ కరుణాకర్ రఘునాథపల్లి జీపీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. మండల కేంద్రంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని కొందరు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్బీఎం కో-ఆర్డినేటర్ కరుణాకర్ విచారణ చేపట్టి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసుల ఎంపివో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు

## భాజపా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మూల రాము

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యువమోర్చా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రామును నియమించినట్లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ నియామక పత్రాన్ని అందజేశారు. మూల రాము మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ పార్టీ ప్రతి బూత్, ప్రతి మండలంలో బలపడుతుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కై యువత కీలక భూమిక పోషించే విధంగా చూస్తానన్నారు.పార్టీని కింది స్థాయి నుండి బలోపేతం చేస్తామని, జాతీయ బావాలు, దేశభక్తి కలిగిన యువత బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల భరత్, మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక...



**కరీంనగర్, తిమ్మాపురం ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండల మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డితో పాటు రామకృష్ణ కాలనీ రెడ్డి సంఘం అధ్యక్షులు టిఆర్ఎస్ నాయకులు దావు సంపత్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండలాధ్యక్షులు మోరపెల్లి రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ ఆరేపల్లి మోహన్, %ంఏ% సెల్ మండల అధ్యక్షులు రెడ్డిగాని రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు అలవాల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధారం శ్రీనివాస్, సిరికొండ కొండలరావు, కొమ్మల మల్లారెడ్డి మాచర్ల శ్రీనివాస్ గౌడ్, గుండి భూమయ్య, వెలుప్ప భూపతి, అల్వాల అనిల్, గంగు నరేష్, అలవాల సంపతి, అలవాల అనిల్, కుమ్మర విజేందర్ రెడ్డి, రావుల శ్రీధర్, తేలికొండ రాము, గంధం రాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపినగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 అక్షరం న్యూస్ ప్రతినిధి:** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమంతుని శోభ యాత్రను ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్,నర్సింహ గౌడ్, విరేశం గౌడ్, రాజు ముదిరాజ్, సత్యనారాయణ, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ ప్రారంభం

**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంపీ లాడ్స్ నిధుల నుండి కోహెడ మండలం శనిగరం గ్రామానికి మంజూరు అయిన ఒక లక్ష రూపాయల విలువ గల హైమాస్ లైట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిటిసి కర్ర రవీందర్, కొంపెల్లి శశిధర్,దావా శేఖర్,సింగిరాల కుమార్,బుడుగు తిరుపతి,సిరికొండ సురేష్,లింగంపల్లి ఉదయ్,డప్పు లింగం తదితరులు పాల్గొన్నారు.







## మృతదేహాలకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ ఏప్రిల్ 23 అక్షరంన్యూస్/ మండలంలోని ధర్మరావుపేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొనకటి సుధన్ తండ్రి మల్లయ్య,ఖానాపురం మండల కేంద్రానికి చెందిన దేవినేని పిచ్చేశ్వర్ రావు, రాగం సావిత్రమ్మ లు మృతి చెందగా వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బలుగూరి విజాకర్ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, ధర్మరావుపేట, బుధరావుపేటగ్రామపార్టీ అధ్యక్షులు కొనకటి రాజు, ఎస్.కె లాల్ సాబ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల నాయకులు గిరగాని నర్సయ్య,రాగం సాంబయ్య, లింగాల మల్లిఖార్జున్, కందుల సాంబయ్య, గట్ల సుదర్శన్, జెలేంద్ర చారి, కోరే కుమార్, రాజేందర్, చారి,పిల్లల రమేష్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాండ్ల దృష్టిలో పడవద్దు




**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ఏప్రిల్ 24 అక్షరం న్యూస్:** మండలంలోని అయోధ్య నగర్ గ్రామంలో జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు రాత్రి 7:10 గంటల నుండి రాత్రి 9:40 గంటల వరకు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్యనగర్ లో,రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాల కార్మికులు,సిసి కెమేరాలు, గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఆన్లైన్లో గేమ్స్ ఆడొద్దని ఆన్లైన్లో బ్యాంకు రుణాలు తీసుకోవద్దని సైబర్ నేరగాండ్ల దృష్టిలో పడవద్దు అని,ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర అంశాలపై పాటల ద్వార,సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్తూ ప్రశాంత వాతావరణ%శీ%లో ఎన్నికలు జరుపుకోవాలని ఎటువంటి గొడవలు పెట్టుకోవద్దని, పాటల ద్వార, నాటకాల ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రఘుపతి ,పోలీస్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి మేడం,సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, పీసీ రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ,విక్రమ్రాజ్, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 23 ( అక్షరం న్యూస్ ):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం పోశేట్టి పల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారాములు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించగా, ఆలయ నిర్వాహకులు సుంక దివాకర్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష దారులు జుట్టు అంజయ్య, సాగర్ల నరేందర్, గొపు ప్రవీణ్, సుంకం ఆంజనేయులు, సుంక మధు, గోపు వెంకటేష్, చింతపంటి రాజు, సాగర్ల నవనీత్ పటేల్ తోపాటు గోపు సంజీవ్, గోపు శ్యామ్, సుంకరి హరీష్, సుంకరి రాజు,తదితరులు పాల్గొన్నారు.
శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ స్వామీ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ, ఎలాంటి కీడు లేకుండా అందరూ బాగుండాలని వేడుకున్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:** వేసవి నీటి సదుపాయాల కల్పన దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలం లోని కలవచర్ల గ్రామపంచాయతీ లో ఆకస్మికంగా సందర్శించి పలు వార్డులలో తాగునీతి సదుపాయాలను సందర్శించి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి వడగాలుల దృష్ట్యా ప్రతి గ్రామంలో చలి వేంద్రం లను నిర్వ హించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మంథని డి ఎల్ పి ఓ శంకర్, ఎంపీవో సమ్మిరెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ




**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదు అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి చార్టర్ ప్రెసిడెంట్ కె సీతారాం రెడ్డి నోట్ పుస్తకాల పంపిణీ ప్రారంభించారు ఈ నోట్ పుస్తకాల కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు సహకారంతో క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయం మరియు స్థానిక దాతల సహకారంతో 15 వేల రూపాయల ఖరీదైన 315 నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పాఠశాల యందు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి బట్టు మధు క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు చూచిరాత నైపుణ్యం పెరుగుట కొరకు దాతల సహకారంతో ఈ నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ కట్టా శ్రీనివాస్ రెడ్డి చాప్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ సభ్యులు మాతాంగి సైదులు గంట రంగారెడ్డి క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు లూకాస్ శ్రీనివాస్ రాచకొండ విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ పద్మావతి కృష్ణ ప్రసాద్ పిడి రవి కళ్యాణి స్రవంతి మాధవి సరస్వతి నగేష్ భవాని శ్రీనివాస్ మొదలవారు పాల్గొన్నారు

# బిజెపి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం..

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి తాంద్ర వినోద రావుగెలుపే లక్ష్యంగా మంగళవారం తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో అన్నారుగూడెం మల్లారం మిట్టపల్లి వెంగన్నపేట గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కార్యదర్శి తల్లాడ మండల ఇన్చార్జి మున్నా మిశ్రా పాల్గొని ఇంటింటికి తిరిగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద రావు ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీ ముందుకు పంపిన సైనికుడు అని తాంద్ర వినోద రావు కి మీ ఓటు వేయాలని ఈ సందర్భంగా ఓటర్లకు వివరిస్తూ దేశంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి అభివృద్ధి కానీ పరిస్థితిలో గత పది సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని మోడీ అభివృద్ధి పరిచారని పేదల లక్ష్యంగా ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేద ప్రజల అభివృద్ధే జపంగా పనిచేశారని వివరిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంలోనే 140 కోట్ల భారత ప్రజలు ఉన్న దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అలాంటి మోదీ అభ్యర్థి అయిన శ్రీ తాంద్ర వినోద రావు కి మీరు ఖమ్మం పార్లమెంటులో ఓటు వేసి గెలిపిస్తే మన వెనుకబడిన ఖమ్మం మరింత అభివృద్ధి పదంలో తీసుకువెళ్తారని దయచేసి ఒక్కసారి శ్రీ నరేంద్ర



మోడీ అభ్యర్థి అయిన శ్రీ తాండ వినోద రావు ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి గాధె కృష్ణారావు నాయకులు ఎల్లంకి సుధాకర్, కే రామారావు, కట్కూరి రవితేజ, చౌడ నాగేశ్వరరావు, నరేష్, చౌడ నరసింహారావు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్



**- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు కర్రుకాల్చి వాత పెట్టాలి**
**- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చి అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి.. ఆ హామీలను ఒక్కటి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు హరీష్రావు ప్రతిపాదనలను ఆమోదిస్తూ పెద్దపల్లి జిల్లా మంథనిలోని ఏఎంసీ మార్కెట్ యార్డులో రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మంథని నియోజకవర్గ ఇంఛార్జి ఓరుగంటి వెంకటరమణారావుతో కలిసి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి కొనుగోలు విధానాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చిందని మరి ఇంకా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రూ. రూ. 500 బోనస్, రూ. 15వేల రైతు బంధు, రుణమాఫీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, మళ్లీ జనవరి 6వ తేదీన ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో నెల రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని అంటే ఫిబ్రవరి 6వ తేదీ వరకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కనీసం రైతు రుణమాఫీ ప్రక్రియను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టక పోవడం బాధకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు ఎక్కువ అయ్యాయన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లు ఉంచుకొని కూడా రైతులకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దీని వల్ల పెద్దపల్లి జిల్లాలోనే వేల ఎకరాల్లో రైతులు వరి పంటను నష్ట పోతే కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ మంత్రి రాష్ట్రంలో కేవలం 3వేల ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగిందనడం బాధకరమన్నారు. రైతులకు నష్ట పరిహారం ఎగ్గొట్టేందుకు ఇలా తప్పుడు లెక్కలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలోనే 3వేల ఎకరాల వరకు నష్ట పోయిన ఆశ్చర్యం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కానీ ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దేశంలో ఇప్పటి వరకు దేవుళ్లపై ఓట్లు పెట్టి హామీలను అమలు చేస్తానని చెప్పిన సీఎంలు లేరని ఆ ఘనత రేవంత్రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి మాట చెప్పారు అంటే అది జీవోగా, చట్టంగా, శాసనంగా ఉంటుందని.. కానీ తెలంగాణలో మాత్రం రేవంత్రెడ్డి మాటకు విలువ లేకుండా పోయిందన్నారు. అందుకే యాదగిరిగుట్టకు వెళ్లి దేవుడి మీద ప్రమాణం చేసి చెప్తున్నా హామీలను అమలు చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాడని, ఇది నిజంగా ధౌర్భగ్యమని, ఇలాంటి స్థాయికి సీఎం దిగజారడం ప్రజాస్వామ్యానికే అవమానమన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రైతు బాగు పడితే..దేశం బాగు పడుతుందని భావించి రైతులకు కరెంట్ ఇచ్చి, నీళ్లు ఇచ్చి, పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చేలా, ప్రజలకు సేవ చేసేలా కరు కాల్చి వాత పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు వేయాలని ఆయన కోరారు.

# ఫుడ్ పాయిజన్ జరగడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

**- రాసురి ప్రవీణ్ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్**

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పరిధిలోని శాస్త్రినగర్ వద్ద గల తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 19న ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుందని ఈ ఘటనలో 25మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని వారిని అత్యవసర చికిత్స నిమిత్తం సుల్తానాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది వెంటనే వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాచూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఘటన జరిగిన సమయంలో గురుకుల ప్రిన్సిపల్ సెలవులో ఉన్నారని ఇంచార్జీ ప్రిన్సిపల్ రామస్వామి విధుల్లో ఉన్నారని అన్నారు ఇంచార్జీ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడ్డట్లు మా విచారణలో తేలింది అని అన్నారు కావున వెంటనే స్పందించి ఘటనకు కారణమైన ఇంచార్జీ ప్రిన్సిపల్ రామస్వామి కేర్ టేకర్ నరేందర్ మరియు కాంట్రాక్టర్ వంట సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు అదేవిధంగా కాంట్రాక్టరు లైసెన్స్ రద్దు చేయాలని కోరారు లేనిపక్షంలో ఏబివిపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ జోనల్ ఇంచార్జ్ అరవింద్ తదితరలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**- అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దివ్య కళ్యాణం.**
**- ఆలయమంతా మారుమ్రోగిన హరినామ సంకీర్తన.**
**- పచ్చ తోరణాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణతో లోక కళ్యాణార్థం కొరకు ఆ వెంకటేశ్వర స్వామి కళ్యాణం**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 23 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు భాజ భజంత్రీలు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు..స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ, హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి ఆలయం మన ప్రాంతంలోనే అతి పురాతనమైన ఆలయంగా వెలుగొందుతుందన్నారు...మన హైందవ మతం అనుసరించి మన తాత ముత్తాతల నుండి గ్రామాల్లో దేవాలయాలు నిర్మిస్తూ స్వామివారిని దర్శించుకుంటూ కళ్యాణ మహోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు..
శ్రీ స్వామీ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ, ఎలాంటి కీడు లేకుండా అందరూ బాగుండాలన్నారు.. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటం బహుకరించి ఘనంగా సన్మానించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి 11 నామినేషన్లు



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -23: అక్షరం న్యూస్:** 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్) , తాళ్లపల్లి నరేష్ , రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్) , సోల్లు రంజిత్ , యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఐదు రోజులు కలుపుకొని ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**జ్యోతి నగర్ ఏప్రిల్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం టీ టీ ఎస్,ఎన్ టీ పి సి, ఆలయం లో మంగళవారం హనుమాన్ జన్మదినమ్ (జయంతి )పురస్కరించుకొని ఉదయం 6.00గంటలకు ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం ఘనంగా జరిగింది.9.30 గంటలకు 11సార్లు హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణంలో దాదాపు 1000మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ పూజారి గోపినాథ్ స్వామి, పవన్ స్వామి, ప్రసాద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు ఎం. రాంచందర్ గౌడ్,సెక్రటరీ,జె అమరేశ్వర్ రావు, కోశాధికారి సి.కిషన్ రావు, బి. నర్సయ్య అన్నప్రసాదం దాతలు శ్రీ కిషన్ లాల్అగర్వాల్, ఓంప్రకాష్ మనోజ్ అగర్వాల్ మరియు భజన మండలి సభ్యులు కె ఎస్ ఎన్ రావు,డి.సురేందర్ %గా% సత్యనారాయణ, శ్రీమతి, భారతి, జయశ్రీ, కళావతి గార్లు పాల్గొన్నారు. అన్నప్రసాదం లో దాదాపు 3500మంది భక్తులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్ళికి చేయూత




**జ్యోతి నగర్ ఏప్రిల్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని 30వ డివిజన్కు చెందిన పేదింటి అమ్మాయి పెళ్లి కోసం చేయూతగా 50 కిలోల బియ్యం ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. దళితరత్న డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య గజభీమ్ కార్ గౌతమ్. సౌజన్యముతో చిగురుమల్లేష్. విజయ్ వనపాకల. శంకర్ ముదిరాజ్ ఆర్ష ఫౌండేషన్ ఫౌండర్ హర్ష .బూడిద వెంకటేష్ రాజు చిన్న తదితరులు పాల్గొన్నారు. తమ కూతురు పెళ్లికి చేయూతని అందించిన గజ బీంకర్ గౌతమ్. దేవి లక్ష్మీ నరసయ్య చిగురు మల్లేష్లకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు ఉండాలి



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 22 అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ నాయకత్వం కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ నాయకుడు కొంకటి లింగమూర్తి అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికే ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇస్తే పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపడం లేదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 4 లక్షలకు పైగా మాదిగల ఓట్లున్నాయని, తనకు అవకాశం ఇస్తే మాదిగ జాతి మద్దతు ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధిష్టానం పునపరిశీలన చేసి మాదిగ బిడ్డనైన తనకు పెద్దపల్లి ఎంపీ బీ ఆర్ ఎస్ టికెట్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో రేణికుంట్ల సతీష్ ఉన్నాడు.

## హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఏప్రిల్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం పరిధిలో ఉన్న పలు గ్రామాలు అదేవిధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పలు డివిజన్ లలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. గోదావరిఖని జవహర్ నగర్ గడ్డమీద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అన్నదానం చేశారు. రామగుండం ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, ఉండాలని నా నియోజకవర్గం లో ఎవ్వరికి ఆపతి వచ్చిన ఆ ఆంజనేయుడు ఏవిధంగానైతే సంజీవని తీసుకొచ్చి లక్షమానునీ ప్రాణాలు కాపాడినట్టుగా నా రామగుండం అక్క-చెల్లమ్మ లా, అన్న -దమ్ముల కు నేను అన్ని విధాలుగా ఉండి ఆ హనుమంతుడి లా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి కాల్వ లింగస్వామి బొంతల రాజేష్ ఓదెలు బొంతల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మాజీ మేయర్



**జ్యోతి నగర్ ఏప్రిల్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జాలి రాజమణి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంతకాలంగా ఆమె టిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. కాగా మంగళవారం గోదావరిఖని లిరామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. లికాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతలరాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరినమాజీ మేయర్ జాలి రాజమని మరియు వారి తో పాటు 100 మంది మహిళా నాయకురాళ్ల కు ఎమ్మెల్యే మస్తాన్ సింగ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ తిరిగి తన సొంత ఇంటికి వచ్చినట్టుగా ఉందని అన్నారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మా పార్టీ అని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారటీలలో 4 పథకాలు అమలయాని ఎలక్షన్ కోడ్ తర్వాత మరిన్ని బతకలతో పాటు అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ పాటు పడుతుందన్నారు, లిమే 13 తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోలి వివేక్ వెంకటస్వామి తనయుడు లిగడ్డం వంశి కృష్ణలి ని భారీ మెజార్టీతో ప్రతి కార్యకర్త, ప్రజలు గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్తిప్పరపు శ్రీనివాస్,కార్పొరేటర్ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యుగేందర్ , డివిజన్ అధ్యక్షులు కాలువల రంజిత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కులసాని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయ గారు, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్ సింహాచలం, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు అల్లిశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పర్యటన విజయవంతం చేయండి

**- ఒంటెద్దు నరసింహ రెడ్డి**



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని,పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ఒంటెద్దు నరసింహ రెడ్డి లు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద కాంగ్రెస్ కు లేదు.డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయింది..ఇచ్చిన హామీలు ఏమైనయ్ సిఎం .రైతులకు నట్టేట ముంచి, కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది.రెండు లక్షల రుణమాఫీ ఎటుపోయింది..మహిళలకు ఇస్తానన్న 2500 ఎటుపోయాయ్..తులం బంగారం ఏటుపోయింది..కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు.కాంగ్రెస్ పాలనకు..బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త భాధ్యతగా ప్రజలకు వివరించాలి.గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి ఈ ఎన్నికల్లో ముందుకెళ్లాలి.ప్రతి కార్యకర్త భాధ్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అడగాలన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది.కేసీఆర్ పాలనే బాగుండేదని గ్రామాలలో చర్చ జరుగుతున్నది.ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు.నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి,నేరేడుచర్ల నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో.డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డీ,మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి.చిత్తలూరి సైదులు,మున్సిపల్ మాజీ చైర్మన్, చందమల్ల జయాబాబు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగేండ్ల శ్రీధర్,మాజీ ఎంపీపీ,చిన్నబోయిన సైదులు,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు,కొణతం లచ్చిరెడ్డి,రాపోలు నవీన్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అవినీతి పాలనకు నిదర్శనం ఈ ఒడేడు బ్రిడ్జి






**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ నాయకులు కమిషన్ల తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నానని చూడకుండా నాణ్యత లోపించినా కూడా ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే ఈరోజు ఓడేడు బ్రిడ్జి ఈ పరిస్థితి దాపురించింది అన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం అన్నారు.. మంగళవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మానేరులో నిర్మితమవుతున్న బ్రిడ్జిని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఓడేడు గ్రామ మాజీ సర్పంచ్ సిరికొండ బక్కా రావు తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామాలను కలుపుతూ 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో మంజూరు చేసి మళ్లీ రెండో దఫాగా 11 కోట్లు కూడా మంజూరు చేసి ఎంత గొప్పగా ఆర్భాటంగా పనులు ప్రారంభించిన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరోజు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఈ బ్రిడ్జిని 24 నెలల్లో పనులు పూర్తి చేసి ఉమ్మడి కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష నెరవేస్తానని ఎంతో గొప్పలు చెప్పినాడు కానీ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి స్థానిక నాయకత్వం మరియు ప్రస్తుత జెడ్పి చైర్మన్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అందరి టిఆర్ఎస్ నాయకులు కమిషన్ల తీసుకొని సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నానని చూడకుండా నాణ్యత లోపించినా కూడా ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే ఈరోజు ఈ బ్రిడ్జి ఈ పరిస్థితి దాపురించింది అలాగే ఈ పెద్దపల్లి జిల్లాలో గోపాల్పూర్, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపెల్లి గ్రామాల్లో చేపట్టిన చెక్ డ్యాములు నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల వరద కొట్టకపోవడం జరిగిందని ఆరోపించారు. ప్రతి పనిలో అప్పటినున్న బిఆర్ఎస్ నాయకత్వం కమిషన్ల కోసం ఆశించి పనులు నాణ్యత లేకున్నా కళ్ళు మూసుకొని కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది.

ఈమధ్యలే బిఆర్ఎస్ వాళ్లు మళ్లీ ప్రజలకు వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు ఇంత అవినీతి పాలనకు పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకత్వానికి ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మరియు దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. దీనిపై పూర్తి విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై మరియు కమిషన్ తీసుకున్న నాయకులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ని కాంగ్రెస్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఏ సి సి ఎస్ చైర్మన్ యాదగిరిరావు, ముత్తారం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మాజీ సర్పంచ్ రఫీ, రజిత, ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# బొడ్రాయి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట. మహోత్సవం



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండల పరిధిలోని వైకుంఠాపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి నూతన దేవాలయ పరివార సాహిత శీతల (బొడ్రాయి) ముత్యాలమ్మ దుర్గ కాంచనమ్మ కోట మైసమ్మ పోతురాజు శిఖర మరియు జీవద్వజ గణపతి సుబ్రహ్మణ్యం ప్రతిష్ట మహోత్సవ అంగరంగ వైభవంగా పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి బొడ్రాయి ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట క కార్యక్రమం వైకుంఠపురం గ్రామం లో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధీనామ సంవత్సర చైత్రమాసం బహుళ తదియ శుక్రవారం ఉదయం 11-09 నిమిషాలకు అనురాధ నక్షత్ర యుక్త కర్యాటక లగ్నమందు వైకుంఠాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ సీతారామాంజనేయ పరివార సహిత శీతల బొడ్రాయి ముత్యాలమ్మ దుర్గ కాంచనమ్మ కోట మైసమ్మ పోతురాజు శిఖర జీవద్వజ గణపతి సుబ్రహ్మణ్య ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్ట మహోత్సవములు బుధవారం నుండి ది దైవజ్ఞులచే వేద పండితుల ఆధ్వర్యంలో శుక్రవారంన ఉదయం 11-09 నిమిషాల ముహూర్తమునకు బొడ్రాయి ముత్యాలమ్మ కోట మైసమ్మ పోతురాజు శిఖర గణపతి సుబ్రహ్మణ్యం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం దైవజ్ఞ నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల వైకుంటపురం లోని గ్రామ ప్రజలు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొని నూతన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవము జయప్రదం చేయగలరని వైకుంఠపురం గ్రామం శ్రీ సీతారామాంజనేయ దేవాలయ నూతన దేవస్థాన నిర్మాణ కమిటీ సభ్యులు పత్రికా సమావేశంలో తెలిపారు.

# భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు




**- ఆలయ మర్యాదలతో నామ అర్చకులు స్వాగతం , ప్రత్యేక పూజలు..**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని, ,ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి, నామ ను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవల%శీ%దించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ . మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్, నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా, కోలా రాజు, ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కమ్మ సంఘ%శీ% ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

**పెద్దమ్మ తల్లి ఆలయంలో...**

ఈ సందర్భంగా పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి, అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి, వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి, దీవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హెూటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి, వారితో మాట్లాడారు.

# కృష్ణవేణిలో ఘనంగా స్నాతకోత్సవ, స్పోర్ట్స్ డే వేడుకలు







**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల లోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మంగళవారం స్నాతకోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ డే, మరియు రిజల్ట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూకేజీ, 5వ తరగతి విద్యార్థులకు స్నాతకోత్సవం చేశారు. జనవరిలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదే విధంగా వార్షిక పరీక్షలు ఫలితాలలో తరగతి వారీగా మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మనోవర్తి కోసం ఎదురుచూస్తున్న వృద్ధ దంపతులు..

**- అధికారులు ఆదేశాలు అమలు ఎక్కడ?**

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 23 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన షేక్ ఖాసిం సాహెబ్ షేక్ ముంతాజ్ బేగం అనే వృద్ధ దంపతులు వారి కోడలు వద్ద నుండి రావలసిన మనవర్తి కోసం ఎదురుచూస్తూ సంవత్సరాలు గడిచిపోతున్నాయి తప్ప ఆ వృద్ధుల బాధ పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు. టైలర్ వృత్తి చేసుకొని నివసించే షేక్ ఖాసిం సాహెబ్ అనే వృద్ధుడుకు పెద్ద కొడుకు షేక్ జాన్ పాషా గండగలపాడు గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయ చేస్తున్నా సమయంలో 2008 లో రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఆయన భార్యకు ఉద్యోగం ఇచ్చిన నేపథ్యంలో వృద్ధ దంపతులకు మనోవర్తి అందించాలని చెప్పడం జరిగింది ,కానీ కోడలు ఉద్యోగం చేసుకుంటూ నేటికీ ఆ వృద్ధ దంపతులకు మనోవర్తి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఆరోగ్యంతో ఇబ్బంది పడుతూ ఓపిక లేకపోయినా చేతకాకపోయినా బట్టలు కుట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు, కానీ ఆ వృద్ధుడి ఘోష ఎవరు పట్టించుకున్న నాధుడే లేరు తమ కొడుకు చనిపోయిన తర్వాత మనవర్తి ఇవ్వాలని అప్పుడు ఆదేశించిన ధ్రువపత్రాలతో ఆఫీసులు చుట్టూ పట్టుకుని తిరిగి తిరిగి చెప్పులు అరిగినాయే తప్ప అతనికి ఎలాంటి మనవర్తి అందలేదు,అర్డిఓ ఆదేశాలు ఇచ్చిన అమలకు నోచుకోలేదు. రాష్ట్ర స్థాయి వరకు అర్జీలు పెట్టుకున్నాడు తప్ప కేవలం ఆయన బాధ అర్థం చేసుకున్న నాధుడే లేడు ఉద్యోగం చేసుకునే కోడలు అత్తమామలకు ఇవ్వవలసిన మనోభాత్యం ఎందుకు ఇవ్వడం లేదని ఏ అధికారి ఆమెను ప్రశ్నించిన సందర్భం లేదు. ఆ వృద్ధులు బాధ పట్టించుకోకుండా ఆమెకు వత్తాసు పలికిన అధికారులు కూడా ఉన్నారు. ఇప్పటికైనా మనోవేదనకు గురై అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవనోపాధి గడిపేందుకు ఇబ్బంది పడుతున్న ఆ వృద్ధ దంపతుల బాధ ఆలకించి వారికి కోడలి నుండి రావలసిన మనవర్తి ఇతర సౌకర్యాలు అందే విధంగా చూసి వారి జీవనోపాధికి పెద్దపీటయ్యాలని వారు జిల్లా స్థాయి అధికారులు కోరుతున్నారు.



till his life time as DDO as per norms to avoid legal complications in the matter. As the case is under the provisions of Maintenance and Welfare of Parents and Senior Citizens Act.2007.

The receipt of these proceedings should be acknowledged forthwith.

Encl: As stated

Sd/-P.Madan Mohan
District Educational Officer & Ex.Officio,
District Project Officer, SSA
Khammam

To
The Headmaster, ZPSS Kurnavalli, Thallada Mandal.
Copy to Smt.Shaik Jeenath Sulthana W/o Shaik Ayud, Jr.Asst ZPSS Kurnavalli, Thallada Mandal.
Copy to Sri.Shaik Khasim S/o Peera Saheb R/o Brahmanapalli(V) of Wyra Mandal
Copy submitted to the Sub Collector, Khammam for favour of information.
Copy to the file.

//t.c.f.b.o.//

Superintendent

# హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్, చల్లని మినరల్ వాటర్ పంపిణీ




**- ఎన్నో సేవా కార్యక్రమాలు.. ఎందరినో ఆదుకునే.. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.**

**- దాతల సహకారంతో కరోనా సమయం నుండి అన్నార్తులకు ప్రతీరోజు అన్నదానం**

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 23 (అక్షరం న్యూస్):** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అగ్రహారం జోడు అంజనేయుల స్వామి ఆలయం వద్ద భక్తులకు ఐదువేల బటర్ మిల్క్ ప్యాకెట్లు, మరియు 200 మినరల్ కూల్ వాటర్ తెప్పించి భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మహేష్ తెలియజేశారు.

అగ్రహారం ఆలయ ఈవో మారుతి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అగ్రహారం జోడు ఆంజనేయస్వామి సన్నిధిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు బట్టర్ మిల్క్ మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని అన్నారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో కరోనా సమయం నుండి అన్నార్తులకు ప్రతీరోజు అన్నదానం, ఆపత్తులో ఉన్నవారికి సహకారాన్ని అందించడమే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి మహాశివరాత్రి, శ్రీరామనవమి మరియూ హనుమాన్ జయంతికి వేములవాడకు, అగ్రహారానికి వచ్చే భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ మరియూ బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, డాక్టర్. కళా అశోక్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, పొలాస రాజేందర్, చొక్కాల వనజ, దిలీప్ (సీనియర్ జర్నలిస్టులు ) తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ఆటోని ఢీకొట్టిన కారు..

**- ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు**

**- సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**






**వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం/ ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** మండలంలోని బుదరావుపేట గ్రామంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టడంతో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన- విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. - ప్రమాదంలో మృతి చెందిన బుధరావుపేట గ్రామానికి చెందిన సులేమాన్(34)- కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతిని ప్రకటించారు. - ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లతీఫ్ బి, ఎలంశెట్టి సరిత, యాకుబ్ బి వారిని మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం తరలించారు.- ఎంజీఎం ఆర్ఎంఓ తో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాపాయస్థితి నుండి కాపాడాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.

## చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి నామినేషన్ దాఖలు






**శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 అక్షరం న్యూస్ ప్రతినిధి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర నుండి ప్రధాన చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ నలుమూలల నుండి భారీ ఎత్తున విచ్చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయాకురాళ్లు, శ్రేయోభిలాషులకు కేటీఆర్ అభివాదం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మేజరిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని కోరారు. అంతకముందు శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి..ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ఎత్తున కార్ ర్యాలీ గా తుల్జభవాని ఆలయంల నుండి బయలుదేరి నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు వెళ్లి అక్కడినుండి కేటీఆర్ రోడ్ షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సభిత ఇంద్ర రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేవశ్వర్ రెడ్డి, శాసనమండలి సభ్యురాలు సురభి వాణి దేవి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 23 అక్షరం న్యూస్ ప్రతినిధి:** చందానగర్ వేముకుంట శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో హనుమాన్జ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటా శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్ యువనాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్ హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండ విజయ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్ స్థానిక నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి, అలీ, హరి రాజన్ చందానగర్ డివిజన్ మాజీ యువజన అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, నరేందర్, దీపక్, వెంకటేష్, ఉపేందర్, విగ్నేష్ యోజన నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫుట్ పాత్ వ్యాపారులను ఆదుకోవాలి

**- నష్టపరిహారం 10 లక్షలు ఇవ్వాలి**

**- సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఏం, బాల నరసింహ డిమాండ్**



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ముందు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ప్రమాద సంఘటన స్థలాన్ని సిపిఐ జిల్లా బృందం సందర్శించి ఫుట్ పాత్ వ్యాపారులను పరామర్శించి మనోధర్యాన్ని కల్పించారు,

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ మాట్లాడుతూ ఫుట్ పాత్ వ్యాపారస్తులకు సంబంధించిన డబ్బాలు అందులో ఉన్న సామాగ్రి మొత్తం అగ్ని ప్రమాదానికి కాలిపోయినందున బాధితులకు ఒక్కొక్కరికి రూ,,10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని అత్యంత నిరుపేదలైన ఈ చిరు వ్యాపారస్తులు వారు తిరిగి మళ్లీ వ్యాపారాలు చేసుకోవాలంటే వాళ్లకు స్తోమత లేనందున వాళ్ల వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందుకు సంబంధించి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఏం బాల నరసింహ డిమాండ్ చేశారు చిరు వ్యాపారస్తులు రోజు జీవనాధారం డబ్బాల పైనే ఆధారం రెక్క ఆడితే తప్ప కడుపు నిండని పరిస్థితుల్లో సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతి కావడం చాలా బాధాకరమైన విషయం తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫుట్పాత్ వ్యాపారస్తులను ఆదుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.కృష్ణాజి, నాగర్ కర్నూల్ సిపిఐ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సిపిఐ టౌన్ సహకార దర్శి కొట్ర శేఖర్, తన్నీరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు,

# పాలమూరు ప్రజల ఆశలు మెరుగుపడాలి

పంద్రాగస్టు వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ

హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మల్లు రవిని గెలిపించండి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని బిజినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభ నాగర్ కర్నూల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడుస్తున్న తరుణంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మగ్గిపోయి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ రాహుల్ సోనియా గాంధీ సమక్షంలో పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ కులమతాల పేరుతో తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను సంపాదించాలనేటువంటి కుటీల ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజలు జాగ్రత్తగా గమనించి కాంగ్రెస్ పార్టీని మరోసారి పార్లమెంటు అభ్యర్థులైన మల్లు రవి వంశీ చందర్ రెడ్డి లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదరించి పాలమూరును అభివృద్ధి చేసుకునే బాధ్యత ఈ పాలమూరు ప్రజలందరి పైన పార్టీలకు అతీతంగా కంకణ బదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు నల్లమల్ల ప్రాంతం కొండారెడ్డిపల్లి గ్రామం వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా బిజెపి పార్టీ సామాన్య ప్రజల్లో చిచ్చుపెట్టి ఓట్లు సంపాదించే ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు 10 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయలేదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాలు ఎందుకు వర్గీకరణ గురించి మాట్లాడలేదని ఆయన బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఏది ఏమైనా పాలమూరు అభివృద్ధికి పాలమూరు బిడ్డగా నేను పని చేస్తానని నాకు బలం చేకూర్చే విధంగా పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా మల్లురవిని గెలిపించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి నాకు బలం చేకూర్చాలని ఆయన ప్రజలను కోరారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ గురించి స్పష్టమైన వైఖరితో పంద్రాగస్టు వరకు రెండు లక్షల రుణమాఫీ జోగులాంబ సాక్షిగా పూర్తి చేస్తానని ఆయన అన్నారు కార్యక్రమంలో నగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి వనపర్తి శాసనసభ్యులు తడి మేఘారెడ్డి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అల్లంపూర్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గద్వాల ఇన్చార్జి సరిత తిరుపతయ్య జడ్పిటిసిలు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## అంగన్వాడీల ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యా

ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మనాగర్



**కర్నూల్ జిల్లా /తెల్కపల్లి/ ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు ఆటపాటల ద్వారా నాణ్యమైన విద్య అందించబడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే పద్మా అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో ప్రీస్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించడంతోపాటు మంచి అలవాట్లు, ఆటపాటలు, ఆంగ్ల బోధన, పూర్వ గణితం, కథలు, తెలుగు వర్ణమాల, నేను నా పరిసరాలు వంటివి ప్రతిరోజు నేర్పించడం జరుగుతుందని అన్నారు 3 నుంచి 4సంవత్సరాలు చిన్నారులను ఎల్కేజీ గా,4 నుండి 5 సంవత్సరాల్లోపు చిన్నారులను యూకేజీగా విభజించి విద్యను అందించడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు ద్వారా విద్యార్థులకు మంచి ప్రవర్తన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. వివిధ ప్రయోగాల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన లను వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు అక్బరి, చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు

## పిల్లలు సెలవులల్ల జర్ర జాగ్రత్త గుండుర్రి...



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్23(అక్షరం న్యూస్):** ఎండాకాలం సెలవులచ్చినయ్ ఉల్లాసంగా ఉత్సాహంగా క్షేమంగా ఉండుర్రియాళ్ళకు అన్నం తినుర్రికడుపునిండా కుండల నీళ్ళు తాగుర్రిఈత కు పోతే ఇంట్లో పెద్దలతో ఎల్లుర్రిసింతల కింద శిర్ర గోనె ఆడుర్రికంతలకు దెబ్బలు తాకిచ్చుకోకుర్రిసైకిల్ తొక్కడం నేర్వుర్రి మోకాళ్ళ కు గాయాలు చేసుకోకుర్రిశెండి ఆటలు ఆడుర్రితొండి ఆటలు ఆడకుర్రిఆలెంకీలేంక ఆడుర్రిఈపులు పలగ్గొట్టుకోకుర్రికోతి కొమ్మచ్చి ఆడుర్రికాళ్ళు రెక్కలు ఇర్గొట్టుకోకుర్రిఅరుగు మీద కూసొర్రిఅష్టా చెమ్మా ఆడుర్రిపుంజీతం ఆడుర్రిపుర్సత్ గా ఉండుర్రిఊకూకే సెల్లు జోలికి ఎల్లకుర్రితాప తాపకు తన్నులు పడకుర్రితీట పనులు చెయ్యకుర్రితాట తీయించుకోకుర్రిఎవ్వల జోలికి పోకుర్రిఎక్కువ అల్లరి చెయ్యకుర్రిఅప్పుడప్పుడు పుస్తకాలు మర్రెయ్యుర్రి తాత అమ్మలతో ముచ్చటించుర్రిఅమ్మ నాన్న లు సెప్పినట్టు ఇనుర్రిపిల్లలు సెలవులల్ల జర్ర జాగ్రత్త గుండుర్రి.అనపురం రమేశ్ గౌడ్ ఎంఎ 23.04.2024 మంగళవారం.

సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి చీరు వ్యాపారుల దుకాణా సముదాయంలో జరిగిన అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పరిశీలించి బాధితులను ఓదార్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాకరం అని అన్నారు,పొట్టకూటి కోసం రోడ్డుపై చిరు వ్యాపారం చేస్తూ జీవనం గడుపుతున్న చిరు వ్యాపారులపై అర్ధరాత్రి అగ్ని ప్రమాద రూపంలో లక్షల నష్టం వాటిల్లిందని ఈ సర్వం కోల్పోయిన చిరు వ్యాపారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కు, మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 23:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో వెహికిల్ అండర్ పాస్ వద్ద లక్ష్మీ 'వైన్స్తో పాటు సంధ్య వైన్స్ యాజమాన్యం వారి సౌజన్యంతో పోలీసులు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎస్ఐ డి.నరేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడానికి వైన్స్ యాజమాన్యం సహకరించడం అభినందనీయమని, చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకొని దాహారి ని తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీ, సంధ్య వైన్స్ యాజమాన్యం గర్వందుల అశోక్, అనిల్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బాల్నే నరేష్, వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, చీమలపాటి రవిందర్. కావటి యాదగిరి, నవీన్, యాకయ్య, వెంకట రెడ్డి, విజయా భాస్కర్ రెడ్డి, మరాటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**- 12 వేల కోట్ల తో అభివృద్ధి పనులు చేసిన బండి సంజయ్ ని గెలిపించండి.**

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 23 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర లో మంగళవారం రోజున బారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈ యొక్క రైతు సమ్మేళనం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ,వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి దుయ్యబట్టారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అధ్యక్షతన గంగాధర మండల కేంద్రంలో జరిగిన కరీంనగర్ పార్లమెంటు రైతు సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో రైతుల భూములను పాస్ బుక్కులో నమోదు చేయని కాంగ్రెస్ తెరాస పార్టీ అభ్యర్థులు గ్రామ గ్రామాన ముక్కు భూమికి రాసి ముందు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. రైతులకు చెందవలసిన కోట్లాది రూపాయల యూరియా ను సాక్షాత్తు నాటి కాంగ్రెస్ నాయకుడు ప్రధాని పీవీ నరసింహా రావు కుమారుడు యూరియా కుంభకోణం కు పాల్పడి జైలుకు వెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉన్నదన్నారు. వర్షాకాలం పండిన వడ్లకి డిసెంబర్ నెలలో 500 బోనస్ ఇస్తానని రెండు లక్షల రుణ మాఫీ చేస్తానని చెప్పి ఇప్పుడు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు ఎందుకు వేయాలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను బండి సంజయ్ తెచ్చి ప్రారంభిస్తే వాటిని తాను తెచ్చానని వినోద్ రావు చెప్పుకోవడం హాస్యాస్పదమని, తెరాస నాయకులు కరీంనగర్ లో భూ కబ్జాలకు పాల్పడ్డ రౌడీ షీటర్లని ధరణి పేరుతో రైతులనుంచి గుంజీన లంచాలు వాపస్ ఇచ్చి ప్రచారానికి రావాలన్నారు.ఐతాలు,తరుగు పేరుతో రైతుల కల్లాల వద్ద దోచుకున్న బందిపోటు దొంగలకు వినోద్ రావు, కేటీఆర్ కేసీఆర్ నాయకులని ఆయన విమర్శించారు. దశాబ్దాల పాటు పరిపాలించి రైతులకు అన్యాయం చేసి దోచుకున్న తెరాస కాంగ్రెస్ నాయకులను చింత బరిగెలతో ప్రజలు తరుముతారని ఆయన హెచ్చరించారు. బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు గ్రామ గ్రామాన మోడీ రైతులకు ఎకరాకు 30 వేల ఎరువుల సబ్సిడీ,ప్రతి రైతుకూ ఆరు వేల కిసాన్ నిది,నాణ్యమైన విద్యుత్తు, పంటల మద్దతు ధర పదేళ్లలో 50 శాతం పెంచిన విషయం, రామగుండం లాంటి ఒక్కో ఎరువుల కర్మాగారాన్ని 6500 కోట్ల తో పునరుద్ధరించిన విషయం రైతులకు తెలియ చేసి సమీకరించాలని కోరారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా తెరాస ప్రభుత్వం రైతులను వేధిస్తే తెరాస కార్యకర్తల రాళ్ళ దాడులు ఎదుర్కుంటూ రైతుల కోసం పోరాడిన రైతు నాయకుడు మోడీ అభివృద్ధి కార్యక్రమాలు 12 వేల కోట్లతో నిర్వహించిన బండి సంజయ్ కుమార్ కు మూడు లక్షల మెజారిటీ తో గెలిపించేలా బీజేపీ కిసాన్ మోర్చా శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ,బీజేపీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రవణ్, అన్నాడి రాజిరెడ్డి, కృష్ణస్వామి, కోడిపల్లి గోపాల్ రెడ్డి, సత్తు తిరుమల రెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి, మోతే గంగారెడ్డి, చింతపల్లి మోహన్ రావు వైద రామానుజం, ఉప్పు రాంకిషన్, తుం నారాయణ ,కొల అశోక్, రేండ్ల రాజిరెడ్డి, రేకుల రవీందర్ రెడ్డి, ఒంటెల కరుణాకర్ రెడ్డి బీజేపీ గంగాధర మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సుద్దాల రవీందర్ రెడ్డి, మల్యాల వినయ సాగర్, సత్యనారాయణ రెడ్డి, తాళ్ళ రాజశేఖర్, దేశెట్టి శ్రీనివాస్, పెంచాల రాములు, ఆకుల మనోహర్, కట్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, గుర్రం కమలాకర్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, తుం కరుణాకర్, పేరుక మహేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ తొలగింపు

**- తాత్కాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్**

**వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 23 అక్షరం న్యూస్:** నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ గా గత నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించిన మోరాల మోహన్ రెడ్డిని తొలగించి తాత్కాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాస్ కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పిఎసిఎస్ చైర్మన్గా కొనసాగుతున్న మోరాలా మోహన్ రెడ్డిని విధుల నడి తొలగించాలని ఉద్దేశంతో గత మార్చి 17వ తేదీన అవిశ్వాసం మెజార్టీ సభ్యులు అవిశ్వాసాన్ని నిర్వహించారు. కాగా అవిశ్వాస సమావేశానికి ముందే చైర్మన్ మురాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా అవిశ్వాసం నిర్వహించాలి కానీ ఫలితాలు వెల్లడించకూడదని హైకోర్టు డీసీఓ సంజీవరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి అవిశ్వాసాన్ని వీడియో రికార్డ్ చేసి ఫలితాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అనంతరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరాల మోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయిస్తుండడంతో నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి అడ్డంకిగా మారింది. ఇటీవల హైకోర్టు మొరాల మోహన్ రెడ్డి తరఫున వాదపవాదాలు జరిగిన అనంతరం ఆయన పిటిషన్ను కొట్టివేస్తూ నూతన చైర్మన్ ఎన్నుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డి సి ఓ సంజీవరెడ్డికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంజీవరెడ్డి గత శనివారం ప్రత్యేక ఉత్తర్వులు ఇస్తూ పిఏఎస్ఏ చైర్మన్గా కొనసాగిన మోరాల మోహన్ రేడ్డిని విధులనుండి తొలగిస్తున్నట్లు అదేవిధంగా తాతకాలిక చైర్మన్గా వైస్ చైర్మన్ మెరుగు శ్రీనివాసును తాత్కాలిక బాధ్యతలు అప్పగించినట్లు డిసిఓ సంజీవరెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి ఈ నెల 25న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మెజార్టీ సభ్యులు సమావేశానికి హాజరై నూతన చైర్మన్ ను ఎన్నుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. దీంతో నర్సంపేటలో హాట్ టాపిక్ గా మారింది. కాగా మురాళ మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలుపొంది ఆ తర్వాత అప్పటి టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడంతోటే చైర్మన్ పదవి వరించింది. నాటినుండి అవిశ్వాసం కోసం అవిశ్వాస సమయం కోసం ఎదురుచూసిన కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు అదేవిధంగా టిఆర్ఎస్ డైరెక్టర్లు సైతం చైర్మన్ తొలగించాలని కృత నిశ్చయంతో అవిశ్వాసానికి డి సి ఓ కు నోటీసం అందించారు. దీంతో గత మార్చి నెల 17వ తేదీన డిసిఓ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాసం నిర్వహించగా అది నెగ్గింది. ఇన్నాళ్లు హైకోర్టు ఆదేశాల కోసం ఎదురుచూసిన డి సి ఓ హైకోర్టు ఆదేశాల ప్రకారం నూతన చైర్మన్ ను ఎన్నుకోవడానికి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈనెల 25వ తేదీన జరిగే చైర్మన్ ఎన్నికల్లో మహేశ్వరం సొసైటీ డైరెక్టర్ బొబ్బల రమణారెడ్డి నూతన చైర్మన్గా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# రైతులు తాలు లేకుండా వడ్లు విక్రయించాలి





**- హనుమకొండ డిఆర్‌డిఓ నాగ పద్మజ**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 23(అక్షరం న్యూస్):** పంట కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే పంటలను వ్యవసాయ విస్తరణాధికారులు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని హనుమకొండ డి ఆర్ డి ఓ నాగ పద్మజ ఆదేశించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం వంగర, కొత్తకొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్డిఒ మాట్లాడుతూ వడ్లలో తాలు, మట్టి లేకుండా చేసే యంత్రం ద్వారా వేరు చేసి విక్రయిస్తే రైతులకు నష్టం ఉండదని అన్నారు. గన్నీ సంచులు కొరత లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యం కలుగకుండా తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పివి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల మరమ్మత్తులు, హ్యాండ్ వాష్ ఏర్పాటును పరిశీలించారు. వంగర గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కలను సంరక్షించాలని, పెద్ద సంఖ్యలో పండ్ల మొక్కలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ప్రకాష్, ఏపీవో కుమారస్వామి, ఏటీఎం దేవానంద్, పంచాయితీ కార్యదర్శులు గుడికందుల మధు, వేణుగోపాల్, ఎఇఒలు, రైతులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609